ఆంధ్రజ్యోతి
20
రంగారెడ్డి
ఆదివారం 27 ఆగస్టు 2017



## గొర్రెల పథకం

ఈ ఏడాది లక్ష్యం 20వేల యూనిట్లు | డీడీలు తీసింది 2వేల మందే | ఇప్పటికే 1516 యూనిట్లు పంపిణీ | అంతగా ఆసక్తి చూపని లబ్ధిదారులు

# ముందుకెళ్లేనా..?



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం అమల్లో కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. ఇప్పటి వరకు గొర్రెల ఎంపిక, వాటి తరలింపు, వైద్యసదుపాయాలపై అధికారులు సమస్యలు ఎదుర్కోగా ఇపుడు తాజాగా లబ్ధిదారుల్లో అవగాహన పెంచడం సమస్యగా మారింది. సంఘాల నుంచి పేర్లు నమోదు చేసుకున్నప్పటికీ తమ వంతు వాటా కింద డీడీలు చెల్లించేందుకు లబ్ధిదారులు పెద్దగా ముందుకు రావడం లేదు. జిల్లాలో ఈ పథకం కింద ఇప్పటి వరకు ఆశించిన ఫలితాలు రాలేదు. ఈ ఏడాది లక్ష్యాల్లో పదిశాతం కూడా అధిగమించలేదు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 45163 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా ఇందులో 20వేల మంది లబ్ధిదారులకు ఈ ఏడాది గొర్రెలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు కేవలం 1516 యూనిట్లు మాత్రమే పంపిణీ చేశారు.

7 లో



మాజీ ఎంపీటీసీ దాస్యనాయక్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

### తండాల్లో
## గిరిజనులదే రాజ్యం

- తండాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి సర్కారు పెద్దపీట
- 500 జనాభా కలిగిన గిరిజన తండాలు పంచాయతీలుగా ఏర్పాటు
- దాస్యనాయక్ విగ్రహావిష్కరణలో మంత్రి జూపల్లి కృష్ణారావు

7 లో

### ఖతర్ ఎయిర్‌లైన్స్ క్యాబిన్‌క్రూమెంబర్‌కు
## అస్వస్థత

- శంషాబాద్‌లో విమానం అత్యవసరంగా ల్యాండింగ్
- ఎయిర్‌పోర్టు అపోలో ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స
- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ అపోలోకు తరలింపు

3

### అర్హులైన మహిళలకు
## బతుకమ్మ చీరలు

7

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్



### నిబంధనలు పాటించకుండా
## 'ఫార్మా' భూసేకరణ

7 లో

పార్లమెంటరీ స్థాయి సంఘ కమిటీకి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు



## వర్షం.. హర్షం..

ఊరిస్తున్న వరుణుడు పంటలకు ఊపిరి పోశాడు. ఎండుముఖం పడుతున్న పంటలు చిగురించాయి. రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు జొన్న, మొక్కజొన్న, పత్తి తదితర పంటలకు ఊపిరి పోశాయి. ప్రస్తుతం పంటలు పచ్చగా కళకళలాడుతూ కనువిందు చేస్తున్నాయి. ఖరీఫ్ కలిసి వస్తుందనే గంపెడాశతో రైతులున్నారు.



- జిల్లాలో విస్తారంగా వర్షాలు
- అధికంగా శేరిలింగంపల్లిలో 93.0 మి.మీ నమోదు
- ఎండుతున్న పంటలకు ఊరట
- గంపెడాశతో రైతన్నలు

7 లో

## వీధివీధినా గణనాథుడు

- కొలువుదీరిన పార్వతీతనయుడు
- భక్తిశ్రద్ధలతో ఏకదంతుడికి పూజలు
- గణపతిబప్పా మోరియా అంటూ మార్మోగుతున్న మండపాలు
- విభిన్న ఆకారాలతో ఆకట్టుకుంటున్న గణపతులు

- వివరాలు లోపలి పేజీల్లో



తుక్కుగూడలో ప్రతిష్ఠించిన వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే తీగల తదితరులు

**ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ**

## మైనారిటీ యువతకు

# 'ఉపాధి'పై శిక్షణ

● 18 నుంచి 35 ఏళ్ల అభ్యర్థులు అర్హులు

● నెల నుంచి ఆరు నెలల వరకు ఉచితంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు

● మేడ్చల్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయకుమారి

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్ జిల్లా ప్రతినిధి)



మైనారిటీల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మైనారిటీలకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోంది. పేదరికంతో తమ పిల్లలను చదివించలేని కుటుంబాలకు చేయూతనిస్తుంది. ముస్లిం, క్రైస్తవులు, జైనులు, పార్షియన్ల విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలను మంజూరు చేసింది. ఆయా పాఠశాలల్లో మైనారిటీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పిచేందుకు చర్యలు తీసుకుంటుంది. అదేవిధంగా పలు కోర్సులు చేసిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సన్నాహాలు చేసింది. యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణను ఇచ్చేందుకు తీసుకుంటున్న చర్యలపై మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయకుమారి 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పదో తరగతి, ఆపైగా చదువుకున్న అభ్యర్థులకు ప్రభుత్వం ఉచితంగా ఉపాధి కోర్సులను అందిస్తుంది. జిల్లాలోని మైనారిటీ యువతకు ఈ అవకాశాలు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నాం. మండలాల వారీగా మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నాం. పలు కోర్సులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వీటిలో మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు గల కోర్సులు కూడా ఉన్నాయి. ఐటీ స్కిల్స్ ఈసీఐఎల్, ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్, బ్యూటీషియన్ కోర్సులు మూడు నెలల పాటు శిక్షణను ఇవ్వనున్నారు. అదేవిధంగా సెక్యూరిటీ సిస్టమ్ 400 గంటలు, లైట్ మోటర్ వెహికిల్, హెవీ మోటార్ వెహికిల్, 30 రోజులు, పారా మెడికల్ కోర్సు 4, 6 నెలలు, కమ్యూనిటీ టెక్నికల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆరు నెలల పాటు శిక్షణను ఇస్తారు. సెట్విన్ 3 నెలలు తదితర కోర్సులను పదవ తరగతి, గ్రాడ్యుయేషన్, డిగ్రీ, పీజీ తగిన విద్యార్హత గల అభ్యర్థులు అర్హులు. 2017-18 సంవత్సరానికి గానూ 5,6,7 తరగతుల్లో ప్రవేశాలు పూర్తి చేశాం. అన్ని గురుకుల పాఠశాలల్లోనూ సీట్లను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నాం. జిల్లాలో నాలుగు మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసింది. వీటిని జిల్లాలో కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ బాలురు, మల్కాజ్‌గిరి, ఉప్పల్‌లో బాలికల గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసింది. వీటిలో మొత్తం 940 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ సంవత్సరంలో జిల్లాకు మరో నాలుగు పాఠశాలలను మంజూరు చేసింది. వీటిలో మేడ్చల్‌లో బాలురు, మేడ్చల్, బాలానగర్, కుత్బుల్లాపూర్‌లో బాలికల పాఠశాలలు ఉన్నాయి. సీట్లన్నీ భర్తీ చేశాం.

## స్వయం సమృద్ధితో..

# ఉపాధి పొందుతున్న మహిళలు

● రుణ సహాయంతో ఉపాధిని ఎంచుకున్న సభ్యులు

● వ్యాపారాల్లో సైతం రాణిస్తున్నవైనం

● స్వయం సహాయక సంఘాల ద్వారా పొదుపు లక్ష్యం

● భర్తలకు చేదోడు వాదోడుగా ఉపాధి మార్గాలు




సమావేశమైన మహిళా సంఘం సభ్యులు

**కొడంగల్:** సమాజంలో మహిళలంటే వంటింటికే పరిమితమనే రోజులకు ఇక కాలం చెల్లిందని చెప్పవచ్చు. మహిళలు పురుషులతో సమానంగా విద్యాభివృద్ధిలో రాణిస్తూ ఉన్నత చదువులు చదివి, అత్యున్నత ఉద్యోగాల్లో సైతం స్థిరపడ్డారు. ఇందుకుతోడు ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్‌లను అంది పుచ్చుకొని రాజకీయాల్లో సైతం రాణిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇకపోతే ఎంతో కొంత చదివి ఆర్థిక స్థోమత లేని మహిళలు రోజుకో రూపాయి చొప్పున పొదుపు చేస్తూ మహిళా సంఘాల స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పడ్డారు. గ్రామాల్లో 10 నుంచి 15 మంది సభ్యులతో కూడిన సంఘాలుగా ఏర్పడి పొదుపు చేపడుతూ బ్యాంకుల ద్వారా రుణాలను పొందుతూ స్వయం సమృద్ధితో ఉపాధి పొందుతున్నారు. బ్యాంకుల నుంచి అందించిన రుణ సహాయంతో ఆసక్తి ఉన్న రంగాలపై మొగ్గు చూపిస్తూ దూసుకువెళ్తున్నారు. ఆర్థిక స్థోమత లేని మహిళా సంఘాలు బ్యాంకుల నుంచి రుణాలను పొంది కుట్టు మిషన్‌లు, అల్లికలు (ఎంబ్రాయిడరి), బీడీలను తయారు చేయడం, కిరాణ దుకాణాలు, వస్త్ర దుకాణాలు, పశువుల కొనుగోలుతో పాల విక్రయాలు తదితర వ్యాపారాలను ఎంచుకొని ఉపాధిని పొందుతున్నారు. కుటుంబంలో భర్తల సంపాదనతో పాటు మహిళలు చేపడుతున్న పనులతో చేదోడు, వాదోడుగా నిలుస్తూ ఔరా అనిపిస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలతో పెట్టుబడులు లేకపోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ వచ్చే ఆదాయాన్ని ఆ వ్యాపారుల పాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మహిళలు ఈ పరిస్థితిని అధిగమించేందుకు స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పడి చిన్నమొత్తాల ద్వారా పొదుపు చేస్తూ బ్యాంకుల ద్వారా రుణాలు పొంది వివిధ వ్యాపారాలతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. బ్యాంకులు వారికి అవసరపడే ఆర్థిక సహాయాన్ని అందించడంతో వడ్డీ వ్యాపారుల నుంచి విముక్తిని పొందుతున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు పలు పనులను చేపడుతూ సమర్థవంతంగా ముందుకు వెళ్లడం చోటు చేసుకుంటోంది. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల పరిధిలో దాదాపు 788 సంఘాలు ఉండగా, 2016-17 సంవత్సరంలో బ్యాంకు లింకేజీ ద్వారా రూ.7 కోట్లకు పైగా రుణాలను అందించగా, స్త్రీనిధి కింద రూ.4 కోట్లను సంఘం సభ్యుల అభివృద్ధికి అందించడం జరిగింది. అందులో చాలామంది మహిళలు స్వయం సహాయక సంఘాలుగా పలు వ్యాపారాలను కొనసాగిస్తూ ఉపాధిని పొందుతున్నారు. గతంలో మహిళా సంఘాలకు పావలా వడ్డీ కింద అందించిన రుణాలతో మరింత లాభం చేకూరిందని, ప్రస్తుతం పావలా వడ్డీ రుణాలను అందించకపోవడంతో భారంగా మారిందని మహిళలు వాపోతున్నారు. సంఘాల నుంచి రుణాలు పొంది చిన్న, చిన్న వ్యాపారాలతో ఉపాధి పొందుతున్న వారిని గుర్తించి సబ్సిడీ రుణాలతో మరింత ప్రోత్సహిస్తే అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు తోడు మిగతా సభ్యులకు తెలిసి రావడంతో వారు సైతం స్వయం ఉపాధి కోసం మొగ్గు చూపేందుకు అవకాశం ఉంటుంది. మరి కొంతమంది మహిళలు రుణాలను పొంది ఇంటి అవసరాలకు వాడుకోవడంతో తిరిగి చెల్లించలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. రుణాలను అందించే సమయంలో సంఘం సభ్యులకు ఉపాధి పొందేందుకు సలహాలు, సూచనలు అందిస్తే ఉపయోగం ఉంటుంది. పట్టణంలోని దాదాపు 200 మహిళా సంఘాలు కొనసాగగా, అందులో 10 సంఘాల సభ్యులు బ్యాంకు రుణాల ద్వారా స్వయం ఉపాధిని ఎంచుకొని తోటి వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పట్టణంలోని జులైవాడ, ఆర్యానగర్, బాలాజీనగర్ తదితర కాలనీల్లోని గుర్రంస్వాతి, రుక్మిణి, బాలమణి, భీమమ్మ, ఆవుల శారద కుట్టు మిషన్‌లు, బీడీల తయారి, వస్త్ర వ్యాపారం తదితర వాటిల్లో రాణిస్తున్నారు.

### బీడీల తయారీతో కుటుంబ పోషణ



పెరుగుతున్న ధరలతో పొదుపు చేయడం ప్రారంభించి రూ.1 లక్ష బ్యాంకు రుణంతో బీడీల తయారీని చేపడుతున్నాం.

-రుక్మిణి, ఆర్యానగర్

### చేతి నిండా పని



ఇంట్లోనే బట్టలను కుడుతూ స్వయం ఉపాధిని పొందుతున్నా. బ్యాంకు రుణం రూ.50 వేలతో కుట్టు పనితో ప్రతి రోజు ఖర్చులు పోను రూ.200కు పైగా సంపాదిస్తున్నా.

-గుర్రంస్వాతి, కొడంగల్

### కుట్టు మిషన్‌తో ఉపాధి



మహిళా సంఘంలో చేరి ప్రతి నెల పొదుపు చేయడంతో బ్యాంకు ద్వారా అందించిన రుణంతో కుట్టు మిషన్‌ను కొనుగోలు చేసి ఉపాధిని పొందుతున్నాం.

-భీమమ్మ, బాలాజీనగర్

### వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించా..



బ్యాంకు రుణంతో భర్తతో కలిసి వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించా. వచ్చిన ఆదాయంతో కుటుంబ పోషణ, పిల్లల చదువులకు కృషి చేస్తున్నా.

-ఆవులశారద, బాలాజీనగర్

## ఆధ్యాత్మికతతో అలరారుతున్న సత్యనారాయణస్వామి ఆలయం

భక్తి



**షాద్‌నగర్‌టౌన్:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయం ఆధ్యాత్మికతతో అలరారుతున్నది. ఈ ఆలయాన్ని 2000 సంవత్సరంలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కట్టా నర్సింహులు స్వయంగా నిర్మించారు. 2003 జూలైలో శ్రీ చిన్నజీయర్‌స్వామి చేతుల మీదుగా ఈ ఆలయ ప్రారంభోత్సవం జరిగింది. నాటి నుంచి నేటి వరకు ఆలయంలో ప్రతి సంవత్సరం పలు పర్వదినాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా జూన్, జూలై మాసాల్లో ఆలయం వార్షికోత్సవ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహిస్తారు.

ముఖ్యంగా శ్రావణమాసంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఎంతో వైభవంగా ఆచరిస్తుండగా, వందలాది మంది మహిళలు పాల్గొని తరిస్తున్నారు. అలాగే శ్రీరామనవమికి సీతారాముల కల్యాణం, ఉగాదికి పంచాంగ శ్రవణం కార్యక్రమాలను ఎంతో ఘనంగా చేపడతారు. పట్టణానికి చెందిన ఎంతో మంది భక్తులు ప్రతినిత్యం ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు.

## వీఆర్వోలకు రక్షణ కల్పించండి

● రంగారెడ్డి జిల్లా యాచారం మండల వీఆర్వోల సంఘ అధ్యక్షుడు జగదీష్

ఉద్యోగవర్గం



**యాచారం :** కొంత కాలంగా వీఆర్వోలకు రక్షణ లేకుండా పోయింది. అధికారుల ఆదేశాల ప్రకారంగా నడుస్తుంటే కొంతమంది తమపై దాడులకు దిగుతున్నారు. ప్రభుత్వ, అస్సైన్డ్ భూములను అక్రమంగా సాగు చేయకుండా అడ్డుపడితే తమపై దాడులు జరుగుతున్నాయి. ఆత్మస్థయిర్యం దెబ్బతీసే విధంగా దాడులు జరగడం బాధాకరం. రెవెన్యూ రికార్డుల వెరిఫికేషన్ పనులపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. వెబ్‌ల్యాండ్ విషయంలో వీఆర్వోలకు ప్రత్యేక పాస్‌వర్డ్, లాగిన్ ఇవ్వాల్సి ఉంది. మహిళా ఉద్యోగినుల చేత సాయంత్రం ఐదు గంటల వరకు పనులు చేయించాలి. డీపీసీ క్రమం తప్పకుండా వేసి వీఆర్వోలకు న్యాయం చేయాలి. రెవెన్యూ ఉద్యోగులకు జిల్లాలో హౌసింగ్ స్కీం కింద పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. సీనియారిటీ ప్రకారంగా అర్హులైన వీఆర్వోలకు ఆర్ఐలుగా, సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి కల్పించాలి. ఈ విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. తమ సమస్యలను రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కల్పించుకొని తీర్చాల్సి ఉంది.

## 'విత్తనాలను అందించడంలో ప్రభుత్వం విఫలం'

**కందుకూరు:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రైతుల సమస్యలను పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని బీజేపీ కిసాన్‌మోర్చ రాష్ట్ర కమిటి సభ్యులు తలసాని జగదీశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కిసాన్‌మోర్చ పూర్తిస్థాయి కమిటీని ఏ కగ్రీవంగా ఎన్నిక చేసి ఆపార్టీ మండల శాఖ అధ్యక్షుడు సాధ మల్లారెడ్డి, ఎంపీపీ అశోక్‌గౌడ్‌లతో కలిసి ఎంపిక పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ నాయకుడు డేరంగుల క్రిష్ణయ్య, ఓబీసీ కమిటి సభ్యులుగా కె.బాల్‌రాజ్, మండల కిసాన్‌మోర్చ అధ్యక్షుడు ఎన్ నర్సింహ్మా రెడ్డి, ఓబీసీ మండల శాఖ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్, మండల మీడియా సెల్ కన్వీనర్‌గా గంగుల వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి అనుమానాస్పదం

**ఆదిభట్ల:** అనుమానాస్పద పరిస్థితుల్లో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్ గ్రామానికి చెందిన ఆదర్శ్ (11) నాదర్‌గుల్ గ్రామంలోని ఢిల్లీ పబ్లిక్‌స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్నాడు. కాగా శనివారం పాఠశాలలో పాటల పోటీల నిర్వహణ అనంతరం ఇంటికి పోవడానికి విద్యార్థులంతా సిద్దమయ్యారు. తన స్కూల్ బ్యాగ్ మరిచిపోయానని చెప్పి పాఠశాలపై అంతస్థులోకి వెళ్లాడు. తిరిగి రాలేకపోయేసరికి పాఠశాల యాజమాన్యం పాఠశాల భవనంపైకి వెళ్లి చూడగా ఆబాలుడు స్పృహకోల్పోయి పడి ఉన్నాడు. వెంటనే బాదితుడ్ని నగరంలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. కాగా ఆసుపత్రికి తరలించే సమయంలో మరణించాడు.దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## కోపైలెట్‌కు అస్వస్థత

**శంషాబాద్:** దోహా నుంచి బాలి వెళ్తున్న ఖతర్ ఎయిర్‌వేస్ విమాన కో పైలట్(కేబిన్ క్రూ) అస్వస్థతకు గురవడంతో శనివారం ఉదయం ఆ విమానాన్ని శంషాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఎయిర్‌పోర్టులోని అపోలో ఆస్పత్రిలో చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రికి తరలించారు. డీనూ ఆంద్రీ(34) అనే కో పైలట్‌కు ఛాతినొప్పి రావడంతో పైలట్ శంషాబాద్ ఏటీసీ అధికారుల అనుమతి కోరారు. స్పందించిన అధికారులు విమాన ల్యాండింగ్‌కు అనుమతిచ్చారు. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**ఆదిభట్ల :** తన భార్య కాపురానికి రావడంలేదని మానసిక వేదనకు గురై భర్త ఒంటిపై కిరసనాయులు పోసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌పరిధిలోని మన్నెగూడ సమీపంలో శుక్రవారంసాయంత్రం జరిగింది. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లెకు చెందిన ఊరకిషన్ కుమారుడు సంతోష్(25), ఇబ్రహీంపట్నం మండలంలోని శేరిగూడలోని కవిత పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లులో గుమాస్తాగా పని చేస్తున్నాడు. కాగా సూర్యపేటకు చెందిన ఉమా(23)ను గత సంవత్సరం ఫిబ్రవరిలో కులాంతర వివాహం చేసుకున్నారు. గత కొంత కాలంగ దంపతుల మధ్య విభేదాలున్నాయి. తరచూ గొడవకు దిగేవారు. కాగా ఇటీవల భర్తకు చెప్పకుండ ఉమాభర్త సంతోషకు చెప్పకుండ తన పుట్టినిల్లయిన సూర్యపేటకు వెళ్లిపోయింది. తన వద్దకు రావాలని ఆమెను ఫోన్‌లో కోరాడు. అయినా ఆమె రాకపోవడంతో ఆయన మానసికంగా వేదన చెందాడు. దీంతో ఆయన తన పరువుపోయిందని ఆవేదనతో శుక్రవారం సాయంత్రం సాగర్‌ప్రధాన రహదారి పక్కన ఖాళీస్థలంలో ఎవరు లేని సమయంలో తన ఒంటిపై కిరోసిన్‌పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

### ఉరేసుకొని వివాహిత బలవన్మరణం..

**మొయినాబాద్:** ఓ వివాహిత మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మండల పరిది లోని ఎత్‌బార్‌పల్లి గ్రామానికి చెందిన ఒగ్గు మమతి (23) ఏడాదిన్నర క్రితం హదరాబాద్‌లోని ఎప్పుగ్గెడకు చెందిన శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. ఈనెల 21న తల్లిగారిల్లయిన ఎత్‌బార్‌పల్లికి వచ్చిన వమత ఉదయం ఇంట్లోంచి అందరు పొలానికి వెళ్లిన తరువాత ఆమె ఇంట్లోంచి వెళ్లి గ్రామ సమీపంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.



మమత (ఫైల్)

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

**మొయినాబాద్:** గుర్తుతెలియని వాహనం డీకొని ఓ వృద్దుడు మృతి చెందాడు. మోమిన్‌పేట్ మండల చీమలదరి గ్రామానికి చెందిన రత్నయ్య (65) శుక్రవారం మొయినాబాద్ మండలంలోని మోత్కుపల్లిలో ఉండే తన కూతురు వద్దకు వచ్చారు. మనవరాలు ఆరోగ్యం బాగలేక పోవడంతో మనవరాలును తోలుకొని శనివారం మండల పరిదిలోని భాస్కర ఆసుపత్రికి వచ్చారు. ఆసుపత్రి ముందు రోడ్డు దాటుతండగా గుర్తుతెలియని వాహనం డీకొనడంతో తీవ్రగాయాల పాలైన రత్నయ్య మృతిచెందాడు. పోలీసుకులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సాగునీటి కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధం

కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కృష్టారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎడ్మ కిష్టారెడ్డి

**ఆమనగల్లు :** కృష్ణా నదీజలాలో న్యాయమైన వాటా కోసం ,కల్వకుర్తి ప్రాంత రైతులకు సాగునీటి కల్పన కోసం ఎలాంటి పోరాటాలు, త్యాగాలకైన వెనుకాడబోమని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి ఉద్ఘాటించారు. సాగునీటి కల్పన విషయంలో రైతులకు అన్యాయం జరిగితే తిరుగుబాటు పోరాట ఉద్యమాలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం అఖిల పక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. పాలమూరు అద్యయన వేదిక కన్వీనర్ వెంకట్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎడ్మ కిష్టారెడ్డి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. వివిధ పార్టీల , ప్రజా సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కెఎల్ఐ , పిఆర్ఎల్ఐ సాధన సమితి నాయకులు ఈ సందర్భంగా రైతులకు సాగునీటి విషయంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. అదేవిదంగా నీళ్ల కోసం , నిర్వాసితుల కోసం ఈనెల 28న కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయం ముందు తలపెట్టిన మహాధర్నా విజయవంతంపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎడ్మ కిష్టారెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి ,వెల్దండ,ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పరిధిలోని అన్ని గ్రామాలకు సాగు నీరు, తాగునీరు పూర్తి స్థాయిలో అందించే వరకు పోరుబాట వీడోద్దని కెఎల్ఐ,పిఆర్ఎల్ఐ సాధన సమితి సభ్యులకు , అన్ని రాజకీయ పక్షాల నేతలకు పిలుపునిచ్చారు. పాలమూరు పథకంలో నార్లాపూర్ -డిండి పేరిట నల్లగొండకు నీరు తరలించే పథకాన్ని వెంటనే నిలిపివేయాలన్నారు. నిర్మాణం చివరి దశలో ఉన్న కల్వకుర్తి, భీమా,నెట్టెంపాడు, కోయిల్‌సాగర్‌పథకాలు వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు బాలస్వామి గౌడ్, కాన్గుల జంగయ్య, తల్లోజు వెంకటయ్య, గోరటి నర్సింహ్మా, సి.హెచ్.లక్ష్మణ్,ఎంగళి శ్రీధర్, గంగాధర్, లాలు, కొప్పు యాదయ్య, బి.ఆంజనేయులు, పరుశరాములు, గాజుల పద్మనాభం, కుమార్ గౌడ్, నర్సింహ్మా, సుండూరు శేఖర్, జంగయ్య ఉన్నారు.

## బెల్లం వ్యాపారిపై పీడీ యాక్ట్ కేసు

**ఆమనగల్లు :** హైద్రాబాద్‌లోని మహారాజ్ గంజ్ కు చెందిన బెల్లం వ్యాపారీ ఎర్రం రాజేశ్వర్ రావుపై పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సిఐ సుధాకర్ తెలిపారు. ఆమనగల్లు , కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలోని పలు మండలాల్లో నాటు సారా తయారి చేస్తూ , బెల్లం ,నవసాగరం పట్టిక విక్రయిస్తూ పట్టుబడిన వారిని విచారించగా రాజేశ్వర్ రావు వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపిన ఆదారాలతో విచారణ జరిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో హైద్రాబాద్‌లోని పలు ప్రాంతాలలో రాజేశ్వర్‌రావుకు చెందిన పలు గోదాలను తనిఖీ చేయగా 40 టన్నుల బెల్లం , 150 కిలోల పట్టిక స్వాదీనం చేసుకొని నాలుగు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రాజేశ్వర్‌రావుపై పిడి యాక్ట్ కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

## పాముకాటుతో మహిళ మృతి

**మాడ్గుల :** నిద్రలో పాము కాటు వేసి ప్రాణం తీసిన సంఘటన మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం మేరకు ఆర్కపల్లి గ్రామానికి చెందిన తోలు సుగుణమ్మ (35) తన భర్త బిక్కయ్య ,ముగ్గురు పిల్లలతో ఇంట్లో నిద్రిస్తుంది. అర్ధరాత్రి నిద్ర లో ఉన్న సుగుణమ్మను పాము కాటు వేసి పక్కనే ఉన్న భర్త పై నుంచి పాము వెళ్లిపోతుండగా మేలుకవచ్చిన సుగుణమ్మ పామును చూసి తన భర్తను పాము కాటువేసిందని గుర్తించి చికిత్స బ్రాహ్మణపల్లిలో ఓ ప్రైవేట్‌ఆసుపత్రికి తీసుకెళ్లింది.తెల్లవారు జామున సుగుణమ్మ అస్వస్థతకు గురికావడంతో దేవరకొండ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలోనే మృతి చెందినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. మృతురాలికి భర్త బిక్కయ్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.


## 'ఇళ్ల రిజిస్ట్రేషన్లపై ఉన్న నిషేధాన్ని తొలగించండి'

**ఎల్‌బీనగర్:** ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని సాహెబ్‌నగర్, నాగోల్, కర్మన్‌ఘాట్ గ్రామాలలో ఇళ్ల రిజిస్ట్రేషన్‌పై ఉన్న నిషేధాన్ని వెంటనే తొలగించి ప్రజలకు మేలు జరిగేలా చూడాలని తెలుగుదేశం పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి కోరారు. ఇళ్ల రిజిస్ట్రేషన్‌పై ఉన్న నిషేధాన్ని తొలగించాలని కోరుతు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌కు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్‌నగర్ మండలంలోని సాహెబ్‌నగర్ సర్వేనంబర్ 201/1, 201/2, 201/3లలో వెలసిన 5 కాలనీలలో, అదేవిధంగా ఉప్పల్ మండలంలోని నాగోల్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 96, 101లలోని ఏడు కాలనీలలో, సరూర్‌నగర్ మండలంలోని కర్మన్‌ఘాట్ గ్రామ సర్వేనంబర్ 73/2లోని పది ఎకరాలలో ఇళ్ల రిజిస్ట్రేషన్‌పై నిషేదం ఉన్నదన్నారు. దీంతో ఆయా కాలనీలకు చెందిన ప్రజలు మానసికంగా తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో టీడీపీ నాయకులు చింతల సురేందర్‌యాదవ్, కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, రవిశంకర్, బూరం ప్రకాష్, మురళీధర్‌రెడ్డి, రాజు, మల్లేష్‌గౌడ్ తదితరులున్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**కొడంగల్:** పొలానికి నీరందించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో విద్యుత్ షాక్ తగిలి ఓ రైతు మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల పరిధిలో రావుల్‌పల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన గుండ్లకుంట ఆశప్ప(45) రోజు మాదిరిగానే శుక్రవారం పొలం దగ్గరకు వెళ్లాడు. ఈ క్రమంలో విద్యుత్ మోటార్ పని చేయకపోవడంతో ఫీజులను తొలగించి తిరిగి వేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. ఈ ప్రమాదంలో ఆశప్ప అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.







శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి మొయినాబాద్‌లోని ఓ మసీదు గోడ (ఆషూర్‌ఖానా) కూలిపోయింది. గోడ కూలిపోవడంతో రేకులు పడిపోయాయి. కూలిన మసీదుకు మరమ్మతుల కోసం ప్రభుత్వం సహకారం అందించాలని కోరుతూ నిర్వాహకులు శనివారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

-మొయినాబాద్

# ఘనంగా వినాయకచవితి

**చేవెళ్ల రూరల్ :** వినాయక చవితి సందర్భంగా మండలంలో అన్ని గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో గణనాథులను ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో పెద్ద వినాయకుడితో పాటు వివిధ వీధికి గణనాథులను ఏర్పాటు చేసిన ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా చేవెళ్ల మండల కేంద్రంలోని రజకనగర్ కాలనీలో నెలకొల్పిన గనాథుడికి గుడిమాల్కపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం. యాదగిరి దంపతులు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. మిగితి అన్ని గ్రామాల్లో వినాయకులకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యువత పెద్ద ఎత్తున్న పూజలు నిర్వహించారు.



షాబాద్‌లో పూజలు చేస్తున్న ఎంపీపీ జ్యోతి



చేవెళ్ల శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నెలకొల్పిన గణనాథుడికి పూజలు చేస్తున్న అధ్యాపకులు

**మొయినాబాద్‌లో:** మండలంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఊరూవాడ అనే తారాతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు పూజా కార్యక్రమాల్లో పాల్గొని గణేషుడి దీవెనలు అందుకున్నారు. పూజా కార్యక్రమాల్లో ఆయాగ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు. గ్రామాల్లో సందడి నెలకొంది. సీఐ సునిత వినాయకుడి పూజల్లో పాల్గొన్నారు. పోలీసు స్టేషన్ ఆవరణలో సైతం మట్టివినాయకుడి ప్రతిమను ప్రతిష్ఠించి పూజలు చేశారు. పూజల్లో పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



మొయినాబాద్‌లో వినాయకుడికి పూజలో పాల్గొన్న భక్తులు

**షాబాద్‌లో :** మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు వినాయక చవితి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ప్రజలు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పూజల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న నర్సింగ్‌రావు

## నగరం నుంచి కలెక్టర్ కార్యాలయాన్ని తరలించాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్‌రావు

**చేవెళ్ల రూరల్ :** ప్రజల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి జిల్లాకు తరలించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్‌రావు తెలిపారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ జిల్లాల పునర్విభజన చేసి నెలలు గడుస్తున్నా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం హైద్రాబాద్ నుంచి జిల్లాకు తరలించకపోవడం ఎమిటని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఎన్నికల హామీలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో జిల్లాకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న హైద్రాబాద్‌లోని రావి నారాయణరెడ్డి భవన్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సుకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, పార్టీ నాయకులు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జంగయ్య, ప్రభులింగ, రామస్వామి, బికెఎంపీ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సయ్యద్ అప్సర్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి సూధాకర్‌గౌడ్, నాయకులు సుబాన్‌రెడ్డి, అంజయ్య, బాలయ్య, సత్తిరెడ్డి, సత్యనారాయణ, మంజుల, లక్ష్మీ, బ్రహ్మాచారి తదితరులు ఉన్నారు.

## 'పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌ను ప్రోత్సహించాలి'

**చేవెళ్ల రూరల్ :** పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు ప్రభుత్వం ఆర్థికంగా ప్రోత్సహించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. శనివారం చేవెళ్లలో నూతన కార్యవర్గం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో చేవెళ్లలో నూతన కార్యవర్గం ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. చేవెళ్ల మండలంతో పాటు డివిజన్ స్థాయి కమిటీని సైతం ఎంపిక చేస్తామని చెప్పారు. ప్రభుత్వం సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ సంఘం నాయకులు యాదయ్య, శ్రీనివాస్, యాదయ్య, శ్రీనివాస్, స్వామి తదితరులు ఉన్నారు.

## 'నిందితులను అరెస్ట్ చేయాలి'

**షాబాద్ :** దళితులపై దాడులకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట అంజనేయులు తెలిపారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ.. పాత కక్షలు మనస్సులో పెట్టుకుని రాళ్లతో, గొడ్డళ్లతో దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండలం పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో దళితులపై దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎస్సీ, ఎస్టీ వేదింపుల నిందితులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, శ్యామ్, తదితరులు ఉన్నారు.

## పిల్లలకు టీకాలు వేయించుకోవాలి

● మెడికల్ ఆఫీసర్ స్వేత

**షాబాద్ :** మిజిల్స్ రెబెల్లా టీకాలు వేయించడంతో పిల్లలకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని షాబాద్ మెడికల్ ఆఫీసర్ స్వేత తెలిపారు. శనివారం మండలంలోని ముద్దెంగూడ, బోడంపహడ్, కక్కులుర్, షాబాద్ తదితర గ్రామాల్లో పిల్లలకు టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..9 నెలలు నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్రవంతి, సిబ్బంది రజాక్, ఆజీం తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం ఎన్నిక

**చేవెళ్ల రూరల్ :** మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎంపిక చేయడం జరిగిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సూధాకర్‌గౌడ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షులుగా మంగలి బాలయ్య, ఉపాధ్యాక్షులుగా సుధాకర్‌గౌడ్, మల్లేశ్, లక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మాచారి, సహయ కార్యదర్శిగా లత, రాంరెడ్డి, కోశాధికారి ప్రతాప్‌రెడ్డి, సభ్యులుగా శ్రీనివాస్, సాయిలమ్మ, అనంతయ్య, కిష్టారెడ్డి, శ్రీహరి తదితరులు ఉన్నారు.

## 'విద్యార్థులు సన్మార్గంలో నడవాలి'

**శంకర్‌పల్లి:** విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకుని సన్మార్గంలో నడవాలని వైస్ ఎంపీపీ శశిధర్‌రెడ్డి, మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. బీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం వివేకానంద మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్, వివేకానంద కళాశాల కరస్పాడెంట్ హన్మంత్‌రెడ్డి, అద్యాపకులు నాయకులు ప్రదీప్‌కుమార్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## 'ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి'



విద్యార్థినికి బెల్టును అందజేస్తున్న ఊసిరెడ్డి

**శంకర్‌పల్లి:** విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని బయ్యన్నగూడ నివాసి హైకోర్టు న్యాయవాది ఊసిరెడ్డి పేర్కొన్నారు. మహాలింగపురం ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం టై, బెల్టు, బ్యాడ్జిలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జంగయ్య, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, సరస్వతి, క్రిష్ణవేణి, విజయ, సుజాత, విష్ణువర్దన్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేందర్, నందు, ప్రభాకర్ పాల్గొన్నారు.

## వాటర్ షెడ్ నిర్మాణాలతో గ్రామాలకెంతో ఉపయోగం

● చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్య
● మండలంలో 6 గ్రామాలు, రూ, 4.65 కోట్లు మంజూరు

**చేవెళ్ల రూరల్ :** భూగర్భ జలాల పెరుగుదలకు గాను వాటర్ షెడ్ నిర్మాణ పనులు ఎంతగానో ఉపయోగపడుతాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్య తెలిపారు. శనివారం వాటర్ షెడ్ పనుల నిర్మాణంపై సర్పంచ్‌లకు అవగాహన సదస్సును చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డీఆర్‌డీవో ప్రశాంత్‌కుమార్‌తో కలిసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్ల మండలంలో ఆరు గ్రామలైన కేసారం, మూడిమ్యాల్, కుమ్మెర, మల్కాపూర్, రావులపల్లి, కమ్మెట తదితర గ్రామాలను వాటర్ షెడ్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం ఎంపిక చేసిందని తెలిపారు. ఇందుకుగాను ప్రభుత్వం రూ. 4 కోట్ల 65 లక్షలు మంజూరు చేసిందని, ఈ నిధులతో వాటర్‌షెడ్ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో పార్టీలకు అతీతంగా వాటర్ షెడ్ పనులు నిర్వహించేందుకుగాను ఆయా గ్రామాల సర్పంచ్‌లు వాటర్ షెడ్ అధికారులకు సహకరించాలని సూచించారు. ఎంపిక చేసిన గ్రామాల్లో నూతనంగా వాటర్ షెడ్ కమీటిలను తొందరలోనే అధికారులు పూర్తి చేస్తారని తెలిపారు. వాటర్ షెడ్ ద్వారా ల్యాండ్ లెవలింగ్, ఇతర మౌలిక వసతులు కల్పించే పనులు చేపడుతారన్నారు. ప్రజలు కలిసి కట్టుగా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో రత్నమ్మ, ఏవో తులసీ, వాటర్ షెడ్ పొగ్రాం పీవో వీనా, సర్పంచ్‌లు శశికళ, వెంకటమ్మ, ఎంపీటీసీ సుమలత, అధికారులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలెయాదయ్య

### రాజకీయ పార్టీలకతీతంగా ఆర్థిక సాయం

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్య తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నలుగురికి సీఎం సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఆర్థికంగా ఉపయోగపడుతుందన్నారు. మండలంలో ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పి. గోపాల్‌రెడ్డికి రూ. 2 లక్షలు, న్యాలట గ్రామానికి చెందిన శ్రీకాంత్‌కు రూ. 16 వేలు, హస్తేపూర్‌కు చెందిన యాదమ్మకు రూ.60వేలు, కేసారంకు చెందిన నర్సింహులుకు రూ. 36వేలు చొప్పున చెక్కులు అందించడం జరుగుతుందన్నారు.

## 'మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు'

**షాబాద్ :** తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని బోడం పహడ్ సర్పంచ్ కోరే అరుణ చిన్నయ్య, టీఆర్‌ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి ఎండీ. ఇనాయత్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బోడం పహడ్ గ్రామంలో మిషన్ భగీరథ పథకం కింద వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేశారు.



భూమి పూజ చేస్తున్న నాయకులు

## యూత్ కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

రావిచేడ్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు రవిగౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి సతీమణి ఆశ్లేషారెడ్డి రావిచేడ్ గ్రామంలో రవిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట విఠలయ్యగౌడ్, సంతోష్, ఖదీర్, రమేశ్‌గౌడ్, నర్సింహ, పవన్‌కుమార్ పాల్గొన్నారు. - (కడ్తాల్)



# కొలువుదీరిన గణనాథులు

- భక్తిశ్రద్ధలతో చవితి వేడుకలు
- వాడవాడలా గణేష్ మండపాలు
- విభిన్న, వినూత్న రూపాల్లో ప్రతిమలు



ఆదర్శనగర్ కాలనీలో..



ఆమనగల్లులో..



కడ్తాలలో..

**ఆమనగల్లు:** దండాలయ్యా.. ఉండ్రాలయ్యా.. దయుంచయ్యా.. దేవా అంటూ వినాయక చవితి పర్వదినాన్ని పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పల్లెలు, పట్టణాలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు పోటీ పడి మండపాలను శోభాయామానంగా అలంకరించారు. సాయంత్రం బ్యాండ్ వాయిద్యాలతో మండపాలకు వినాయక విగ్రహాలను తీసుకువచ్చి ప్రతిష్ఠించి పూజలు నిర్వహిలచారు. ప్రతి ఇంటా కూడా గణేశ్ విగ్రహాలను ఏర్పాటు చేసి వినాయకుడికి అత్యంత ప్రీతిపాత్రమైన ఉండ్రాళ్లను తయారు చేసి స్వామివారికి సమర్పించి ఆ తర్వాత సేవించారు. విభిన్న ఆకృతుల్లో పార్వతి తనయుడు గణపయ్య ప్రజలకు దర్శనమిచ్చారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మండపాలను సందర్శించి గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. ాఏలు ఆలయాలలో కూడా పూజలు కొనసాగాయి. ఆమనగల్లు పట్టణంలో చిన్నపెద్ద సుమారు 50 వరకు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆదర్శ నగర్ కాలనీలో సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక దీక్షమాల బూని పూజలు నిర్వహించారు.

**తలకొండపల్లి :** వినాయక చవితి పండుగను తలకొండపల్లితో పాటు అన్ని గ్రామాలలో ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఊరూర మండపాలలో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవ కమిటీలు, భక్తులు, ప్రజలు పూజలు నిర్వహించారు. ఉండ్రాళ్ళను తయారు చేసి ఆరగించారు.

**కడ్తాల్ :** మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండపాలలో విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. కడ్తాల గాంధీనగర్, పాలశీతలీకరణ కేంద్రం, మైసిగండి, రావిచేడ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు,విగ్రహాలు అందరిని ఆకర్షించాయి. పలు చోట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**మాడ్గుల :** పార్వతీ తనయుడు వినాయకుడి చతుర్థి ఉత్సవాలను మాడ్గుల మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లలో వినాయకుడికి పూజలు చేసి ఉండ్రాళ్లను తయారు చేసి ఆరగించారు. మండపాలలో గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు.

## పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ

**కడ్తాల్ :** కడ్తాల్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను శనివారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించారు. ఎమ్మెల్సీ వేసిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానం చెప్పక పోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సులభతరంగా బోధన గావించి వారిని తీర్చిదిద్దాలని సూచించారు. ఎమ్మెల్సీ వెంట సర్పంచ్ వేణుగోపాల్, భాస్కర్‌రెడ్డి, హన్మనాయక్, తులసీరాం, నర్సింహ, బిక్షపతి, జహంగీర్‌అలీ పాల్గొన్నారు.

## రేపు కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట మహాధర్నా



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అఖిలపక్షం నాయకులు

**ఆమనగల్లు :** కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు వేగవంతం చేసి నాల్గో లిఫ్టు చేపట్టి నియోజకవర్గంలోని పూర్తి ఆయకట్టుకు నీరందించాలని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను రెండు భాగాలుగా చేసి పనులు చేపట్టాలని, నార్లాపూర్ నుంచి అక్రమంగా నీటిని డిండి ద్వారా నల్లగొండకు తరలింపును ఆపివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు అఖిలపక్షం నాయకులు తెలిపారు. ధర్నా కు సంబంధించి ఆమనగల్లులో శనివారం సన్నాహాక సమావేశం నిర్వహించారు. అనంతరం ధర్నాకు సంబంధించి కెల్‌ఎఐ, పిఆర్‌ఎల్‌ఐ సాధన కమిటీల ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలు, పోస్టర్లను అఖిలపక్షం నాయకులు ఆవిష్కరించారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి, పాలమూరు అధ్యయ వేదిక కన్వీనర్ వెంకట్‌గౌడ్, టిడిపి రాష్ట్ర నాయకుడు బికుమాండ్ల యాదయ్య, టిడిపి నియోజకవర్గ ఇంచార్జిబాలస్వామి గౌడ్, అఖిల పక్ష నాయకులు కాన్గుల జంగయ్య, తల్లోజు వెంకటయ్య, గోరటి నర్సింహ్మ, సి.హెచ్.లక్ష్మణ్,ఎంగళి శ్రీధర్, గంగాధర్, లాలు, కొప్పు యాదయ్య, బి.ఆంజనేయులు, పరుశరాములు, గాజుల పద్మనాభం, కుమార్ గౌడ్, నర్సింహ, సుందూరు శేఖర్, జంగయ్య, పద్మాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడికి చికిత్స కోసం ఆర్థిక సాయం



సాయం అందిస్తున్న సంస్థ అధ్యక్షుడు బాలకృష్ణ

**ఆమనగల్లు :** అనారోగ్యంతో చికిత్స, మందుల కోసం ఆర్థిక ఇబ్బంది పడుతున్న శాంతినగర్ కాలనీకి చెందిన కళాకారుడు, ప్రైవేట్ ఉపాధ్యాయుడు తల్లోజు శ్రీనివాస్‌కు శనివారం వియ్‌కేర్‌ఫర్‌యు ఫౌండేషన్ తరపున రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించి అబ్రాక్లౌడ్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారం, కర్మన్ ఘాట్ బిజెపి కన్వీనర్ వంగా మధుసూధన్ రెడ్డి సహకారంతో అట్టి డబ్బును బాధిత కుటుంబానికి అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలకృష్ణ తెలిపారు. శ్రీనివాస్ కుమార్తెప్రసాంజలికి స్థానిక అరబిందో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కాల రమణారెడ్డి 10వ తరగతి వరకు ఉచితంగా చదువును అందిస్తామని చెప్పినట్లు తెలిపారు. శ్రీకాంత్‌సింగ్, భాస్కర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# జైపాల్‌యాదవ్ సేవలు అభినందనీయం

**ఆమనగల్లు :** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుర్క జైపాల్ యాదవ్ 64వ జన్మదిన వేడుకలు తలకొండపలిలో ఘనంగా జరుపుకు న్నారు. టిఆర్‌ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జైపాల్‌యాదవ్ హాజరై కేక్ కట్‌చేశారు. జడ్పీటీసీ నర్సింహ, సర్పంచ్ నిర్మలమ్మ, కో-ఆప్షన్ మెంబర్ ఖాజాపాష, నాయకులు సజ్జుపాష, మల్లేశ్‌యాదవ్, మధు యాదవ్, సత్తయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, శేఖర్, జ్యోతయ్య, బాలకుమార్, జంగయ్య, జగన్‌రెడ్డి, పెంటయ్య, రవికుమార్, శ్రీశైలం, లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు. టిఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో జైపాల్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్‌కట్‌చేసి ప్రజలకు పంచి పెట్టారు. ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేశారు. నాయకులు కిరణ్, రవి, ప్రవీణ్, సతీష్, శివ, గణేశ్, సుదర్శన్, ఇమ్మానియేల్, నరేశ్, రాంబాబు, సురేశ్, మహేశ్ పాల్గొన్నారు.

**కడ్తాల్ :** కడ్తాల, చల్లంపల్లి గ్రామంలో జైపాల్‌జన్మదిన వేడుకలు నిర్వహించారు. జైపాల్ యాదవ్‌పాల్గొని కేక్‌కట్ చేశారు. సింగిల్ విండో ఛైర్మన్ దశరథ్ నాయక్, మండల అధ్యక్షుడు తులసీ రామ్, నాయక్, నాయకులు జహంగీర్ అలీ, చందోజి, కడారి రామకృష్ణ, శ్రీశైలం యాదవ్, లక్ష్మణా చారి, బిక్షపతి, కృష్ణయ్య, నరేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

**మాడ్గుల :** హనుమాన్ దేవాలయంలో జైపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలు కురుమ, యాదవ సంఘాల ఘనంగా నిర్వహించారు. జైపాల్‌యాదవ్ పాల్గొని కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. జడ్పిటిసి పగడాల రవి, ఎంపిపి జైపాల్ నాయక్, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, ఎంపిటిసిలు జంగయ్య, లాలయ్య గౌడ్, నిరంజన్, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొండల్ రెడ్డి, కురుమ, యాదవ సంఘం నాయకులు శివరాజ్, వెంకటయ్య యాదవ్, రాములు యాదవ్, రమేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





ఆమనగల్లులో కేక్ కట్‌చేస్తున్న శ్రేణులు, తలకొండపల్లిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

## థెరిస్సా జీవితం భావితరాలకు ఆదర్శం



నివాళులర్పిస్తున్న క్లబ్ సభ్యులు

**ఆమనగల్లు:** సేవా కార్యక్రమాల ద్వారా ప్రపంచ మానవాళికి అమ్మగా నిలిచిన వ హా న వ తా వ ఋ ర్తి, భారతరత్న మదర్ థెరిస్సా జీవితం భావితరాలకు ఆదర్శప్రాయమని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కండె సత్యనారాయణ, లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ ఛైర్మన్ అర్థం మనోహర్‌లు అన్నారు. పట్టణంలో శనివారం మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను నిర్వహించారు. థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆస్పత్రుల్లో చికిత్సలు పొందుతున్న రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము, కోశాధికారి మదుసూధన్ రెడ్డి, పీఆర్వో ఎం.ఎ పాష, సభ్యులు కొండల్‌రెడ్డి, భద్రయ్య, రాంరెడ్డి, సూర్యప్రకాశ్, కొరివి వెంకటయ్య, అర్థం శ్రీను, కాన్గుల దశరథం పాల్గొన్నారు.

**మాడ్గుల :** మండలంలోని అప్పారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో మథర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి నివాళులర్పించారు. మథర్ థెరిస్సా సేవలను నిర్వాహకులు రవి కొనియాడారు. పాఠశాల ఛైర్మన్ రాములు, హెచ్‌ఎం వెంకటయ్య, ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మద్దెలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



పూజల్లో పాల్గొన్న జైపాల్‌యాదవ్, విజితారెడ్డి, ఎమ్మెల్యే సతీమణి ఆశ్లేషారెడ్డి

**కడ్తాల్ :** రావిచేడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మద్దెలమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మార్కెట్ ఛైర్‌పర్సన్ ద్యాప విజితారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి సతీమణి చల్లా ఆశ్లేషారెడ్డిలు ఉత్సవాలకు హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్ఠను శాస్త్రోక్తంగా నిర్వహించి అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. సింగిల్ విండో ఛైర్మన్ జర్పుల దశరత్ నాయక్, తలకొండపల్లి మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ లక్ష్మికస్నినాయక్, నాయకులు బాలకృష్ణ, శ్రీనివాస్, విఠలయ్య గౌడ్, మహిపాల్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, రమేశ్, లింగం, సత్తయ్య,,వీరయ్య, హరిచంద్ నాయక్, సంతోష్, ఖదీర్, రమేశ్, నర్సింహ, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## పాడైన రోడ్డు .. రాకపోకలకు ఇక్కట్లు

**మాడ్గుల:** నల్లచెరువు రోడ్డు పూర్తిగా పాడై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. రోడ్డును బీటిగా మార్చాలని చాలా కాలంగా స్థానికులు కోరుతున్నా ఎవరు పట్టించు కోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తే రోడ్డంతా బురద రొంపుగా మారుతోంది. ఈ క్రమంలో శుక్రవారం ఆ రోడ్డులో వెళ్తున్న ఆర్టీసి బస్సు ప్రమాదవశాత్తు పక్కన గుంతలో దిగబడి తృటిలో ప్రమాదం తప్పింది. ఆ తర్వాత స్థానికులు ట్రాక్టర్ సహాయంతో బస్సును బయటకు తీశారు. కాగా బస్సు బురదలో చిక్కిపోవడంతో విధిలేక ప్రయాణికులు బ్రహ్మణ పల్లికి కాలినడకన వెళ్లారు. అధికారులు స్పందించి గ్రామానికి బిటి రోడ్డు ను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

బురదలో దిగబడిన ఆర్టీసీ బస్సు



## మూత్రశాలలు మరుగుదొడ్ల నిర్మాణానికి నిధుల విడుదల

**యాచారం :** ప్రభుత్వ బడులలో మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణం కోసం హెచ్‌ఏల్ సంస్థ ఆరున్నర లక్షల నిధులను విడుదలచేసింది. తమ్మలోనిగూడ పాఠశాలకు లక్ష యాభైవేలు, గున్‌గల్ పాఠశాలకు రెండున్నర లక్షలు, నల్లవెల్లి పాఠశాలకు రెండున్నర లక్షల నిధులను విడుదల చేసింది. ఈనిధుల్లో యాభైశాతం ముందుగా విడుదల చేయగా మూత్రశాలలు, మరుగుదొడ్లు పూర్తయ్యాక మిగిలిన నిధులు విడుదల చేస్తామని ఆసంస్థ ప్రకటించింది. హెచ్ ఏఎల్ సంస్థ ఉదారంగా నిధులు ఇవ్వడం పట్ల ఆయా గ్రామాల సర్పంచులు, ఎస్‌ఎంసీ ఛైర్మన్లు హర్షం వెలిబుచ్చారు.

# ఊరూరా ఘనంగా నవరాత్రోత్సవాలు

**ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం టౌన్ సహా మండలంలో ఊరూరా గణేష్ నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వాడవాడలా అలంకరించిన మంటపాల్లో గణనాథులు కొలువుదీరారు. చిన్నా పెద్ద అని తేడా లేకుండా అందరూ ఈ ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. విద్యుత్ కాంతులతో మంటపాలు వెలుగొందుతున్నాయి. ఉదయం సాయంత్రం వేళల్లో పూజాది కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పూజల్లో పాల్గొంటున్నారు. ఎప్పటికప్పుడు పోలీసులు మంటపాలను సందర్శిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

### పూజలందుకున్న బొజ్జగణపయ్య..

**మంచాల :** వినాయక చవితి ఉత్సవాలను మంచాల మండలంలో ఘనంగా నిర్వహించారు. ముందుగానే ప్రత్యేక అలంకరణతో మండపాలను ముస్తాబు చేసిన నిర్వాహకులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పోటీలుపడ్డారు. వాడవాడలా ఏర్పాటుచేసిన వినాయక మండపాల్లో బొజ్జగణపయ్య భక్తుల పూజలందుకున్నారు. ఉత్సవ విగ్రహాలను ఇబ్రహీంపట్నం, హైదరాబాద్ తదితర ప్రాంతాలనుండి కొనుగోలు చేసి తీసుకువచ్చారు. నవరాత్రుల అనంతరం ఉత్సవ మూర్తులను నిమజ్జనం చేయనున్నట్లు చెప్పారు.

### యాచారం మండలంలో..

**యాచారం :** యాచారం మండలంలో 76 వినాయక మంటపాలను ప్రతిష్ఠించారు. వీరంతా యాచారం పోలీసుల అనుమతి పొందారు. ప్రతిష్ఠించిన వినాయకుడు భక్తుల పూజలందుకుంటున్నారు. రాత్రి పది గంటలకు భజనలు ఆపాలని పోలీసులు ఆదేశించారు.


మాల్‌లో పూజలందుకుంటున్న వినాయకుడు


మంచాల శ్రీయువసేన యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు


ఇబ్రహీంపట్నం ఎంబీఆర్ నగర్‌లో..

## 'కులవృత్తులకు ప్రోత్సాహంతోనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం'

**ఆదిభట్ల :** గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం కుల వృత్తులకు ప్రోత్సాహం అందించాలంటూ ఇబ్రహీంపట్నం జడ్పీటీసి పొట్టి అయిలయ్య, మండల పరిషత్ అధ్యక్షులు మర్రి నిరంజన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొత్త అశోక్ గౌడ్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కొంగర కలాన్ గ్రామంలో గొల్ల కురుమలకు గొర్రెల యూనిట్లను పంపిణి చేశారు. అనంతరం లబ్ధిదారులనుద్దేశించి జడ్పీటీసి పొట్టి అయిలయ్య, ఎంపీపి మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో కులవృత్తులను పాలకులు నిర్లక్ష్యం చేయడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత పెద్ద ఎత్తున కుల వృత్తులను ప్రోత్సహిస్తోందని అన్నారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిని ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇచ్చేదిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొత్త అశోక్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో 102 గొర్రెల యూనిట్లకు గాను మెదటి విడతలో 51 మందికి ఇస్తామని చెప్పి కేవలం 27 యూనిట్లు మాత్రమే ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గొల్ల కురుమ సామాజిక వర్గాలకు పెద్ద పీట వేస్తూ కేంద్రం గొర్రెల పంపిణీ కార్యక్రమానికి కేంద్ర సహకార అభివృద్ధి సంస్థ (ఎన్సీడీసి) ద్వారా వెయ్యి కోట్ల గ్రాంట్‌తో కూడిన ఐదు వేల కోట్ల నిధులు అందిస్తున్న విషయం గుర్తు చేశారు. వెయ్యి కోట్ల రూపాయల మేరకు కేంద్రం ద్వారా గ్రాంటు రూపంలో సహాయం అందుకుంటూ ఎక్కడ కూడా కేంద్రం ఊసు లేకుండా చేయడం కేసీఆర్ ప్రభుత్వానికే చెల్లిందని విమర్శించారు. కార్యక్రమంలో కొంగర కలాన్ సర్పంచ్ బంగరి గళ్ల శేఖర్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, యాదవ సంఘం నాయకులు సాటు నర్సింహ్మ యాదవ్, పశు వైద్యాదికారులు పాల్గొన్నారు.


గొర్రెల యూనిట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

## బీజేపీలో చేరిక

**ఆధిభట్ల :** రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలోనూ మోదీ ప్రభజనం సృష్టిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కొత్త అశోక్‌గౌడ్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిది బొంగ్లూరు గ్రామానికి చెందిన యువకులు పెద్దసంఖ్యలో శనివారం కొత్త అశోక్‌గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంకా మాటలగారడీతోనే కాలం గడుపుతున్నారని ఆరోపించారు. బీజేపీలో చేరినవారిలో శ్యాంప్రసాద్‌రెడ్డి, తరుణ్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, శశిరెడ్డి, అజయ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మనీష్‌నాయుడు తదితరులున్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మొగిలి గణేష్, బీజేవైఎం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బూడితరాంరెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు లక్ష్మీపతిగౌడ్, ప్రధానకార్యదర్శులు శ్రీ శైలంయాదవ్, జి.నర్సింహారెడ్డి తదితరులుపాల్గొన్నారు.


బొంగ్లూర్‌లో యువకులకు కండువాకప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కొత్త అశోక్‌గౌడ్

## 'ఓంకారేశ్వరాలయ భూములు రైతులకే దక్కాలి'

### భూములిచ్చిన కొండూరు రాఘవులు మునిమనవడు శంకర్‌గుప్తా

**యాచారం :** యాచారం మండలం నందివనపర్తిలోని ఓంకారేశ్వర ఆలయ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు న్యాయం చేయడంతో పాటు మాకు న్యాయం చేయాలని ఆలయానికి భూములు ఇచ్చిన కొండూరు రాఘవులు మునిమనవడు కొండూరు శంకర్‌గుప్త ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. తాను ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసి వివరించినట్లు చెప్పారు. ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులను ఆదుకోవడంతో పాటు రాఘవులు వారసులకు కూడా ఈ భూమిలో వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో దేవాదాయశాఖ లేనిపోని కొర్రీలు పెట్టడం దారుణమన్నారు. తమకు న్యాయం జరగకపోతే న్యాయపోరాటం చేస్తానని చెప్పారు. రెవెన్యూ, దేవాదాయశాఖల అధికారులు వాస్తవ పరిస్థితులు విచారించి తమకు ఈ భూముల్లో వాటా ఇవ్వాలని కోరారు. ఈ భూములను ఫార్మాకంపెనీ కోసం ఇస్తే ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు.


బొల్లిగుట్టతండా పాఠశాలలో టెక్నిక్ రైడ్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఉద్యోగులు మల్లికార్జున్, బాలాజీ, సంజయ్ ఇచ్చిన కంప్యూటర్ పరికరాలతో ఉపాధ్యాయులు

## ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు, నల్లబోర్డుల అందజేత

**యాచారం :** ఉన్నత విద్యావంతులు ప్రభుత్వ బడులలో వసతులు కల్పించడం కోసం ముందుకు రావాలని టెక్నిక్ రైడ్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఉద్యోగులు మల్లిఖార్జున్, బాలాజీ, సంజయ్ పిలుపునిచ్చారు. శనివారం వారు యాచారం మండల పరిధి బొల్లిగుట్టతండా, నజ్దిక్‌సింగారం ప్రభుత్వ పాఠశాలలకు రెండు కంప్యూటర్లు, నల్లబోర్డులు, చిన్నారులకు అక్షరమాల బోర్డులు, పలు రకాల సైన్స్‌కిట్స్, పలు ప్లాస్టిక్ పరికరాలు ఉచితంగా అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో తగు వసతులు కల్పించడం కోసం తాము చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమావేశాల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నర్సింహా, శ్రీనివాస్‌లున్నారు.

## 'రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం'

**యాచారం :** ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందని బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చా కార్యదర్శి ఎం.అంజయ్యయాదవ్, యాచారం మండల బీజేపీ అధ్యక్షుడు బి.శ్రీధర్ రెడ్డి విమర్శించారు. ఈనెల 28న రైతు పంచాయతీ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం యాచారంలోని సాయిశరణం గార్డెన్‌లో వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జుట్టు శ్రీశైలం. నాయకులు ఆర్.విజయ్‌కుమార్, జి.రమేష్‌జీ, తదితరులున్నారు.

## రైతుసమస్యలపై ప్రత్యేక కార్యాచరణ

### కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అంజయ్యయాదవ్

**మంచాల :** రైతుసమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు పోతామని బీజేపీ అనుబంధ కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 28న తుక్కుగూడలో నిర్వహించ తలపెట్టిన రైతుపంచాయతీ సమ్మేళనం వాల్‌పోస్టర్‌ను శనివారం మంచాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ దన్నెబాషయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, పాండాల జంగయ్య, నారెడ్డి నర్సింహారెడ్డి, ఎల్లంకి నర్సింహ, యశమోనిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సమగ్ర నివేదిక : ఎంపీపీ

**మంచాల :** ఉపాధిహామీ పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి నివేదిక అందివ్వాలని ఎంపీపీ జయమ్మ సామాజిక తనిఖీ బృందానికి సూచించారు. జాతీయ ఉపాధిహామీ పథకం కింద 2016 జూన్-2017 జూన్ వరకు చేపట్టిన 12 కోట్ల రూ.ల పనులకు సంబంధించి 10 వ విడత సామాజిక తనిఖీ చేపట్టనున్నారు. ఇందులో భాగంగా శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం సామాజిక తనిఖీ బృందం ప్రతినిధులు, ఉపాధిహామీ సిబ్బందికి సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి, ఏపీఓ వీరాంజనేయులు, వివిద గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపాధి, సామాజిక తనిఖీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'రేపు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సదస్సు'

**ఇబ్రహీంపట్నం:** మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా స్థాయి అవగాహనా సదస్సు సోమవారం ఇబ్రహీంపట్నంలోని వైష్ణవీ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా డైరక్టర్ నాస మహదేవ్ తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ సదస్సులో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి డా.పి.మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కలెక్టర్ రఘునందన్‌రావులు పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు.

# గొర్రెల పథకం ముందుకు వెళ్లేనా?

**ఈ ఏడాది లక్ష్యం 20వేల యూనిట్లు ● డీడీలు తీసింది 2వేల మందే**

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం అమల్లో కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. ఇప్పటి వరకు గొర్రెల ఎంపిక, వాటి తరలింపు, వైద్యసదుపాయాలపై అధికారులు సమస్యలు ఎదుర్కోగా ఇపుడు తాజాగా లబ్ధిదారుల్లో అవగాహన పెంచడం సమస్యగా మారింది. సంఘాల నుంచి పేర్లు నమోదు చేసుకున్నప్పటికీ తమ వంతు వాటా కింద డీడీలు చెల్లించేందుకు లబ్ధిదారులు పెద్దగా ముందుకు రావడం లేదు. అధికారులకు ఇది పెద్ద సమస్యగా మారింది. జిల్లాలో ఈ పథకం కింద ఇప్పటి వరకు ఆశించిన ఫలితాలు రాలేదు. ఈ ఏడాది లక్ష్యాల్లో పదిశాతం కూడా అధిగమించలేదు. గొర్రెల కాపరులకు ఆర్థిక తోడ్పాటునందించేందుకు 75 శాతం సబ్సిడీతో గొర్రెలు పంపిణీ చేయాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించిన సంగతి విదితమే. ఈ పథకం కింద గొల్ల, కురుమ, యాదవ సంఘాలకు రెండు విడతలుగా సబ్సిడీతో గొర్రెలను పంపిణీ చేసేందుకు సర్కార్ నిర్ణయించింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 45163 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా ఇందులో 20వేల మంది లబ్ధిదారులకు ఈ ఏడాది గొర్రెలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. అయితే ఇప్పటి వరకు కేవలం 1516 యూనిట్లు మాత్రమే పంపిణీ చేశారు. ఈ పథకం ప్రారంభించి రెండునెలలు గడిచినప్పటికీ పదిశాతం కూడా లక్ష్యాలు సాధించలేదు. గొర్రెలు ఫలానా చోటే కొనుగోలు చేయాలని నిబంధన పెట్టడంతో ఈ పక్రియ ముందుకు వెళ్లలేదు. గతంలో జిల్లాకు సంబంధించిన గొర్రెలను పొరుగున ఉన్న కర్నాటకలోని దావణగిరి, చిత్రదుర్గ జిల్లాల నుంచి కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే గొర్రెలు అమ్ముతామని ముందు హామీ ఇచ్చిన అక్కడ సంఘాల సభ్యులు ఇపుడు అమాంతంగా ధరలు పెంచేశారు. ఈ రెండు జిల్లాల్లో మొత్తం గొర్రెల సంఖ్య కూడా తక్కువగానే ఉన్నాయి. ఈ రెండు జిల్లాల్లో గొర్రెలకు డిమాండ్ పెరగడంతో దళారులు రంగ ప్రవేశం చేసి ధరలు పెంచేశారు. దీంతో అక్కడ గొర్రెలను కొనుగోలు చేయడం కష్టంగా మారింది. ఈ విధానం మార్చాలని అధికారులు కోరడంతో ప్రభుత్వం నిబంధనలను కొంత సడలించింది. గొర్రెలు కొనుగోలు చేస్తున్న కర్నాటకలోని రెండు జిల్లాలతో పాటు అదనంగా మరో మూడు ప్రాంతాలను ఎంపికచేసేందుకు అనుమతి ఇచ్చింది. కర్నాటకలోని షిమోగా జిల్లా, బళ్లారి జిల్లా హాస్‌పేట, ఆంధ్రాలోని చిత్తూరు జిల్లాలో గొర్రెలు కొనుగోలుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరం తెలిపింది. దీంతో కొంత సమస్య పరిష్కారమైంది. ఈనెలలో బాగానే గొర్రెలు కొనుగోలు చేసి పంపిణీ చేశారు. అయితే ఇపుడు కొత్త చిక్కువచ్చింది. గొర్రెల పంపిణీ పథకం కింద లబ్ధిపొందేందుకు పేర్లు నమోదు చేసుకున్న లబ్దిదారులందరూ ప్రభుత్వానికి తమ వాటా కింద సొమ్ము చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. జిల్లాలో 45163 మంది గొర్రెలకాపరులు తమ ప్రాంతాల్లోని సహకార సంఘాల్లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ పథకం ప్రారంభానికి ముందు కేవలం పదివేల మంది సభ్యులు ఉండగా గొర్రెల పంపిణీ పథకం ప్రకటించగానే 45163 మంది సభ్యులయ్యారు. ఇంత పెద్ద సంఖ్యలో సభ్యులు ఉండడంతో ప్రభుత్వం రెండేళ్లలో వీరందరికీ సబ్సిడీపై గొర్రెలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం 20వేల మందికి గొర్రెలు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఈ మేరకు గ్రామాల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. కానీ లబ్ధిదారులందరూ తమ వాటా కింద చెల్లించాల్సిన 25శాతం సొమ్మును చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. ఇప్పటి వరకు జిల్లాలో కేవలం 2వేల మంది మాత్రమే ప్రభుత్వానికి డీడీలు చెల్లించారు. ఇందులో 1516 మందికి గొర్రెలు పంపిణీ పూర్తయింది. మరో 300 మంది గొర్రెలు కొనుగోలు చేసేందుకు కర్నాటకకు వెళ్లారు. ఇంకా గొర్రెలు పంపిణీ చేయాల్సింది 250 యూనిట్లు లోపే ఉంది. వారం రోజుల్లో వీరందరికీ కూడా గొర్రెల పంపిణీ పూర్తవుతుంది.

ఇక మిగతా లబ్ధిదారుల నుంచి డీడీలు తీసుకుని వారికి కూడా గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉంటుంది. అయితే లబ్ధిదారుల్లో చాలా మంది తమ వాటా కింద డీడీలు చెల్లించేందుకు ఆసక్తి చూపడం లేదు. అధిక ధరలకు వీటిని కొనుగోలు చేసి తీసుకువచ్చినా వాతావరణం తేడాతో కొన్ని గొర్రెలు చనిపోతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం ఈ పథకం కింద కొనుగోలు చేసి తీసుకువచ్చిన 97 గొర్రెలు ఇప్పటి వరకు చనిపోయాయి. దీంతో ఇపుడు అధికారులకు ఈ పక్రియను ముందుకు తీసుకువెళ్లడం సవాల్‌గా మారింది.

# వర్షం.. హర్షం..

**జిల్లాలో విస్తారంగా వర్షాలు**

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :

ఊరిస్తున్న వరుణుడు పంటలకు ఊపిరి పోశాడు. ఎండుముఖం పడుతున్న పంటలు చిగురించాయి. రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు జొన్న, మొక్కజొన్న, పత్తి తదితర పంటలకు ఊపిరి పోశాయి. ప్రస్తుతం పంటలు పచ్చగా కళకళలాడుతూ కనువిందు చేస్తున్నాయి. ఈ సారి ఖరీఫ్ కలిసి వస్తుందనే గంపెడాశతో రైతులున్నారు. ఖరీఫ్‌లో జిల్లాలో ఎక్కువగా జొన్న, మొక్కజొన్న, పత్తి పంటలను సాగు చేశారు. గత ఏడాది పత్తి పంటకు మంచి డిమాండ్ లభించటంతో ఈ సారి అధికంగా సాగుచేశారు. జిల్లా సాధారణ విస్తీర్ణం 160630 హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 114676 హెక్టార్ల విస్తీర్ణంలో పంటలను సాగు చేశారు. పత్తి పంట 60,066 హెక్టార్లు సాధారణ విస్తీర్ణంగా అధికారులు అంచనాలు తయారు చేయగా ఇప్పటికే 70 వేల హెక్టార్లు సాగు చేశారు. అధికారుల అంచనాలు మించి పోయింది. అదే విధంగా మొక్కజొన్న 50834 హెక్టార్ల సాధారణ విస్తీర్ణం కాగా 36985 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేశారు. ఖరీఫ్ ప్రారంభంలో మురిపించిన వర్షాలు తర్వాత ముఖం చాటేశాయి. దీంతో రైతన్నల్లో కలవరం మొదలైంది. ఖరీఫ్‌లో పెట్టిన పెట్టుబడులు వస్తాయో రావోనని ఆందోళన చెందారు. జొన్న, మొక్కజొన్న, పత్తి పంటలు పూత, కాయ దశలోకి చేరాయి. పంటలను కాపాడుకునేందుకు శతవిధాల ప్రయత్నాలు సాగించారు. కొన్ని చోట్ల ట్యాంకర్లతో నీటిని వదిలి పంటలను కాపాడుకున్నారు. వర్షాల కోసం పూజలు, యాగాలు మొదలు పెట్టారు. శివాలయాల్లో మహాదేవుడికి జలాభిషేకాలను నిర్వహించారు.

చివరకు వాన దేవుడు కరుణించడంతో మూడు రోజులుగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈనెల 25న కురిసిన వర్షానికి జిల్లాలో 8.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా 26న కురిసిన వర్షానికి 33.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా శేరిలింగంపల్లి 93.0 మి.మీ నమోదైంది. నగర శివారులో భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయంగా మారాయి. లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురియటంతో పంటలు కనువిందు చేస్తున్నాయి. కానీ జిల్లాలోని కొన్ని



పచ్చగా కళకళలాడుతున్న మొక్కజొన్న

ప్రాంతాల్లో వర్షపాతం తక్కువగా నమోదైంది. తలకొండపల్లి, కడ్తాల, మాడ్గుల, ఆమనగల్లు మండలాల్లో అతితక్కువగా వర్షపాతం నమోదైంది. జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలిలా ఉన్నాయి. శేరిలింగంపల్లి 93.0 మి.మీ, సరూర్‌నగర్ 83.4, హయత్‌నగర్ 80.0, అబ్దుల్లాపూర్ 80.0, గండిపేట 56.0, రాజేంద్రనగర్ 56.0, శంకర్‌పల్లి 51.4, యాచారం 28.0, శంషాబాద్ 38.4, కొందుర్గు 34.8, చౌదరిగూడ 34.8, బాలాపూర్ 28.8, ఇబ్రహీంపట్నం 27.4, మొయినాబాద్ 26.2, కొత్తూరు 26.4, నందిగామ 26.4, చేవెళ్ల 22.6, ఫరూక్‌నగర్ 18.0, మహేశ్వరం 10.0, షాబాద్ 17.2, కేశంపేట 10.8, కందుకూరు 16.8, మంచాల 19.6, తలకొండపల్లి 3.5, ఆమనగల్లు 2.0, మాడ్గుల 7.4, కడ్తాల 2.0.

# నిబంధనలు పాటించకుండా 'ఫార్మా' భూసేకరణ

**పార్లమెంటరీ స్థాయి సంఘ కమిటీకి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు**

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

ప్రజల గొంతు నొక్కి నిబంధనలకు విరుద్ధంగా ఫార్మాసిటీకి వేలాది ఎకరాల భూసేకరణ చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. అన్ని నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా చేస్తున్న భూసేకరణ సేకరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేష్, కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ చైర్మన్ కోదండరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి తదితరులు శనివారం పార్లమెంటరీ (శాస్త్ర, సాంకేతిక, పర్యవరణ, అటవీ)స్థాయి సంఘ కమిటీ చైర్మన్ రేణుకాచౌదరిని కలిసి వినతి పత్రం అందచేశారు. ఫార్మాసిటీ భూసేకరణపై వారు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పేద రైతుల నుంచి బలవంతంగా భూములు గుంజుకుంటున్నారని, ప్రజాభిప్రాయసేకరణ తూతూ మంత్రంగా జరుపుతున్నారని ఆరోపించారు. నిబంధనల మేర ప్రజాభిప్రాయసేకరణ చేయడం లేదని అన్ని నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఒక్క ఎకరం కూడా తీసుకోకుండానే హైదరాబాద్ ఫార్మాసిటీ పేరుతో భూసేకరణ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అసలు ఇక్కడ ఏ ప్రాజెక్టులు వస్తాయి? ఎలాంటి ప్రాజెక్టులు వస్తాయి? అనేదానిపై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే భూసేకరణ చేయడం దారుణమన్నారు. ఇతర దేశాల వారు నిరాకరించిన సంస్థలను ప్రభుత్వం ఆహ్వానించి ఇక్కడ కంపెనీలు ఏర్పాటు చేస్తుందని దీనిపై విచారించాలని కోరారు. పర్యవరణ సమతుల్యత దెబ్బతినేవిధంగా కంపెనీలు ఏర్పాటు చేస్తున్నారని ఇందువల్ల తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. వీరితోపాటు కిసాన్‌సెల్ కో చైర్మన్ అన్వేష్‌రెడ్డి, సలహాదారుడు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరలు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్**

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :

అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ అన్నారు. శనివారం సచివాలయం నుంచి బతుకమ్మ చీరల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, డైరక్టర్ రామయ్యార్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వచ్చేనెల 15వ వరకు అన్ని గోడౌన్లలోకి స్టాక్ చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెప్టెంబర్ 15 తేదీలోపు గోడౌన్ల నుంచి స్టాక్ గ్రామాల్లోని గోడౌన్లకు చేరేలా చూసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 18, 19 తేదీల్లో అర్హులైన మహిళలకు చీరలను అందించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జేసీ సుందర్ అబ్నార్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో దాదాపు 4 లక్షల చీరలను అర్హులైన మహిళలకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి 18 ఏళ్లు నిండిన మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ విజయవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో భవాని శంకర్, డీఆర్‌డీవో ప్రశాంత్‌కుమార్, ఏఆర్‌డీవో ఉమారాణి తదితరులున్నారు.

# తండాల్లో గిరిజనులదే రాజ్యం: మంత్రి జూపల్లి కృష్ణారావు

**కడ్తాల్ :** రాబోయే రోజులలో గిరిజన తండాలలో గిరిజనులదే రాజ్యమని ఆదిశగానే ముఖ్యమంత్రి కేసీఆర్ 500 జనాభా కలిగిన అన్ని గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తండాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఆయన పేర్కొన్నారు. కడ్తాల మండలం చల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని టాక్‌రాజ్‌గూడ తండాలో శనివారం మాజీ ఎంపిటిసి దివంగత దాస్యనాయక్ విగ్రహాన్ని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, కిష్టారెడ్డితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి కృష్ణారావు మాట్లాడుతూ దాస్యనాయక్ మృతి గిరిజనులకు తీరని లోటన్నారు. టాక్‌రాజ్ గూడలో సిసి రోడ్లు, కమ్యూనిటి హాల్ నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని స్థానికులు కోరగా మంత్రి చేస్తామని హామీ ఇచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గానికి సాగు, తాగునీటి కల్పనకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 70 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేయని విదంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ,పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌ల ద్వారా నియోజకవర్గానికి సాగినీరందిస్తామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అబివృద్ధి పనులు చేస్తుంటే కోదండరామ్, కొందరు నాయకులు విమర్శలు చేయడం మొదలు పెట్టారని మండిపడ్డారు. తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చలన్నదే కేసీఆర్ లక్ష్యమన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా తెల్లరేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు నిండిన వారందరికి చీరలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ దాస్యనాయక్ ఎంపిటిసిగా గిరిజనులకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ చైర్‌పర్సన్ ద్యాప విజితారెడ్డి, జడ్పిటిసి నర్సింహ, సింగిల్ విండో చైర్మన్ దశరథ్ నాయక్, సర్పంచ్‌లు వేణుగోపాల్, నర్సింహ్మా, శేఖర్ గౌడ్, మైసిగండి మైసమ్మ ఆలయ ఫౌండర్ ట్రస్టీ సిరోలిపంతూ, మాజీ ఎంపిపిలు సి.ఎల్.శ్రీనివాస్ యాదవ్,పుట్ట రాంరెడ్డి, నాయకులు తులసీరామ్ నాయక్, హన్మనాయక్, దశరథ్ నాయక్, బాల్‌రామ్, భాస్కర్, లక్ష్మీ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వీధివీధినా గణనాథుడు

**విభిన్న ఆకారాలతో ఆకట్టుకుంటున్న గణపతులు**

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :

గల్లీగల్లికి గణనాథుడు కొలువుదీరాడు. పార్వతీ తనయుడిని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నారు. గణపతిబప్పా మోరియా అంటూ మండపాలు మార్మోగుతున్నాయి. విభిన్న ఆకృతులతో గణపతులు ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం జిల్లాలో వినాయక చవితి పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామాల్లో యువకులు తమ కాలనీల్లో మండపాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలతో అలకరించారు. చవితి రోజున వినాయకుడిని మండపాల్లో ప్రతిష్టించారు. పసుపు, కుంకుమ, గంధం, అగరవత్తులు, కర్పూరం, తమలపాకులు, వక్కలు, పూలు, పూలదండలు, పండ్లు, ,బెల్లం సమర్పించుకున్నారు. రాత్రి భజనమండలిల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. కొన్ని చోట్ల వివిధ రకాల ఆటలు ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మండపాల వద్ద పూజలు చేశారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వినాయక పూజల్లో పాల్గొన్నారు. భజన కార్యక్రమంలో స్వయంగా ఆయన పాటలు పాడటం విశేషం. అపోలో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పూజలు చేశారు.

# 'చట్టాలపై అవగాహన పెంచుకున్నప్పుడే నేరాలు తగ్గుతాయి'

**ఇబ్రహీంపట్నం:** విద్యార్థులు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన పెంచుకొన్నప్పుడే చాలా వరకు నేరాలను అదుపులో పెట్టవచ్చని ఇబ్రహీంపట్నం కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భానుమతి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన అవగాహనా సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. చట్టాలపై అవగాహన లేని కారణంగా చాలా వరకు నేరాలకు పాల్పడి శిక్షలకు గురౌతున్నారని ఆమె అన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు దూరంగా ఉండాలని అన్నారు. ఒక్కసారి ఈ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు అంధకారమవుతుందని ఎవరూ ఉద్యోగాలు కూడా ఇవ్వరని పాస్‌పోర్టుకూడా పొందలేరనేది గుర్తెరుగాలన్నారు. మోటారు వాహనాల చట్టంపై ఆమె వివరించారు. అడిషినల్ ప్రిన్సిపల్ జూనియర్ సవిల్ జడ్జి పి.పద్మావతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల సేవనకు దూరంగా ఉండాలని అన్నారు. భవిష్యత్తు తీర్చిదిద్దుకోవడమనేది విద్యార్థుల చేతుల్లోనే ఉందని అన్నారు. విద్యా చట్టంపై ఆమె వివరించారు. విద్యార్థులు చట్టాల గురించి తెలుసుకుని ఇతరులకు చెప్పాలని సూచించారు. అనంతరం మహిళా సమానత్వ దినోత్సవంలో వీరు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.కేశవరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.తారయ్య, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారులు జి.వనజాత, ఆర్.శ్రీను, ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.సుగుణాకర్‌రెడ్డి, కార్యదర్శి పి.రాములు, ఏజీపీ భద్రప్పలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**మహేశ్వరం:** గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే తీగలకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని గొల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్య సీఎం రిలీఫ్ పండ్ కోసం దరకాస్తు చేసుకోగా శనివారం ఎమ్మెల్యే రూ.1,50,000 సీఎం రిలీఫ్‌పండ్ చెక్కును జంగయ్యకు అందజేశారు. కార్యక్రమంలో సురేష్ నాయకులు జైపాల్‌రెడ్డి , ఆనంద్ తధితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



దెబ్బడగూడలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**మహేశ్వరం:** పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. యువజన సంఘాల సభ్యులు ఏర్పాటుచేసిన వినాయక మండపాల్లో గణేషుడు కొలువుదీరాడు. తుక్కుగూడలో ప్రతిష్టించిన వినాయక మండపాల్లో ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు టి.వీరేందర్‌గౌడ్ వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు. మండల కేంద్రంతో పాటు తుక్కుగూడ, అమీర్‌పేట, నాగారం, తుమ్మలూరు, మంఖాల్ రావిరాల, సర్దార్‌నగర్, మన్నాస్‌పల్లి, డబిల్‌గూడ, పెండ్యాల గ్రామాల్లో గణనాథుడి నామస్మరణతో మారు మ్రోగాయి.

### కందుకూరులో..

**కందుకూరు:** మండల పరిధిలోని వాడవాడల్లో గణేష్ నవరాత్రోత్సవాల సందడి ప్రారంభమైంది. శుక్రవారం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథుడి విగ్రహాలను ప్రతిష్టించారు. మండల పరిదిలో సుమారు 250విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. దెబ్బడగూడలో ఏర్పాటు చేసిన మండపం వద్ద జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, ఎంపీటీసీ ఏనుగు శ్రావణిలతో పాటు బీజేపీ రాష్ట్ర నాయకుడు ఇ.దేవేందర్‌రెడ్డి, కె.సుధాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు జిట్ట రాజేందర్‌రెడ్డి, కొలన్ విఘ్నేశ్వర్ రెడ్డి, సర్పంచ్ జంగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడూరులో ఎంపీపీ అశోక్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్ కృష్ణానాయక్ పెద్దమ్మతాండాలో, బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి గణేశ్ మండపాల వద్ద పూజలు చేశారు. మండల పరిదిలోని దాసర్లపల్లిలో ఒకే వద్ద మండపాన్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో నాయకులు శివశంకర్ గౌడ్, క్రిష్ణయ్య, దయాకర్, పి.అంజయ్య, రాములు, రాజు, పర్వతాలు పాల్గొన్నారు.



తుక్కుగూడలో..



దాసర్లపల్లిలో..

### శంషాబాద్‌లో..

**శంషాబాద్:** మండల కేంద్రంలో శుక్రవారం వినాయక చవితిని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శంషాబాద్, మధురానగర్, ఆర్బీనగర్, ఆదర్శనగర్, గొల్లపల్లిదర్వాజ, నర్సింగ్‌మందిర్‌బస్తీ, భారత్‌చౌరస్తా, ఎయిర్‌పోర్టు చౌరస్తా, సిద్దాంతి, సాతంరాయి, కోత్వాల్‌గూడ, గగన్‌పహాడ్ ప్రాంతాల్లో వినాయక మండపాలను ఏర్పాటుచేశారు. మండపాల వద్ద స్థానిక ఆర్జీఐఏ పోలీసులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- **బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర కమిటి సభ్యుడు తలసాని జగదీశ్వర్‌రెడ్డి**

**కందుకూరు:** రాష్ట్రం ఏర్పడ్డాక రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర కమిటి సభ్యుడు తలసాని జగదీశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కిసాన్‌మోర్చా పూర్తి స్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసి ఆ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీపీ అశోక్‌గౌడ్‌లతో కలిసి ఎంపిక పత్రాన్ని అందజేసిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటై మూడు సంవత్సరాలు పూర్తయినప్పటికి ఉమ్మడి రాష్ట్రంలో రాయితీలపై రైతులకు మంజూరైన సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా తొలగిస్తున్నట్లు ఆరోపించారు. సీఎం కేసీఆర్ రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పడం తప్ప రైతులకు చేసింది ఏమి లేదన్నారు. ఉద్యనవనశాఖ నుంచి రైతులకు మంజూరైయ్యే విత్తనాలు 2017 ఖరీఫ్ సీజన్‌లో ఎందుకు ఇవ్వడం లేదన్నారు. పాలకులు చేస్తున్న నిరంకుశత్వాన్ని ఎండగట్టడానికి ప్రతి రైతు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈనెల 28న మండల పరిధిలోని తుక్కుగూడలో నిర్వహించనున్న రైతు పంచాయితీ కార్యక్రమానికి ప్రతి రైతు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా నాయకుడు క్రిష్ణయ్య, వోబీసీ కమిటి సభ్యులుగా బాల్‌రాజ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎన్ నర్సింహ్మారెడ్డి, వోబీసీ మండల అధ్యక్షుడు ఎస్ వెంకటేష్, మండల మీడియా సెల్ కన్వీనర్ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### మండల కిసాన్ మోర్చా కమిటీ ఎన్నిక

మండల కిసాన్ మోర్చా పూర్తిస్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి ప్రకటించారు. మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు ఎన్ నర్సింహ్మారెడ్డితో కలిసి కమిటిని ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా బి.నర్సింహ్మారెడ్డి పి.శ్రీనివాస్‌రెడ్డి, చంద్రారెడి, క్రిష్ణగౌడ్, క్రిష్ణయ్య, వెంకటేష్, ప్రధానకార్యదర్శిగా భూమిరెడి, జురేందర్‌రెడ్డి, కార్యదర్శులుగా ఎం.వెంకట్‌రెడ్డి, జి.మోహన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సిహెచ్ మనోహర్‌గుప్త, బి.ఈశ్వరయ్య, కార్యవర్గ సభ్యులుగా జంగయ్య, ఇంద్రసేనారెడ్డిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.



కమిటీ సభ్యులకు ఎంపిక పత్రాన్ని అందజేస్తున్న జగదీశ్వర్‌రెడ్డి

# 'పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకాలు తప్పనిసరి వేయించాలి'

**మహేశ్వరం:** చిన్నారులను రోగాల బారి నుంచి కాపాడడానికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ద వహించాలని దేవేంద్ర విద్యాలయ ప్రిన్సిపాల్ మాదవీశాస్త్రీ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి ప్రారంబించిన మీజిల్స్, రుబెల్లా టీకాలు కార్యక్రమాన్ని దుబ్బచర్ల పిహెచ్‌సీ డాక్టర్ పరీక్షిత్ నరేందర్ విద్యార్థులందరికి వేయడం సంతోషంగా ఉందన్నారు. శనివారం దేవేంద్ర విద్యాలయంలో విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ 9 నెలల శిశువు నుంచి 15 సంవత్సరాల వయస్సున్న ప్రతి ఒక్కరికి మీజిల్స్, రుబెల్లా టీకాలును తప్పక వేయించాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రయివేటు పాఠశాలల్లో అంగన్‌వాడీ సెంటర్లలో కూడా కేంద్రాలను ఏర్పాటుచేసి టీకాలను వేయడం ఎంతో అభినందనీయమన్నారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధులు వైరెస్ వల్ల ఒకరి నుంచి మరొకరికి సోకే అవకాశాలున్నాయని టీకాను తప్పకుండా వేయించాలని వారు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ పరీక్షిత్‌పరేందర్, వైద్యసిబ్బంది. దేవేంద్ర విద్యాలయ కార్యనిర్వాహక అధికారి ఎక్బాల్ పాల్గొన్నారు.

## జడ్పీ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**శంషాబాద్:** మండల కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత నెల నుంచి పాఠశాలలోని కుళాయి సరిగా రావడంలేదని దీంతో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పాఠశాల సిబ్బంది తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కుళాయికి మరమ్మతులు గ్రామ పంచాయతీ ఈవోను ఆదేశించనున్నట్టు తెలిపారు. పాఠశాలలోని ఏడు తరగతి గదులు పునఃనిర్మించాలని కోరగా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో నాయకులు చంద్రరెడ్డి, వెంకటేష్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

**మహేశ్వరం:** నియోజకవర్గం కేంద్రంలో మూడు దశాబ్ధాలుగా వివిధ దినపత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు మండల కేంద్రంలో ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ శనివారం తహసీల్దార్ తెన్మోళికి రంగారెడ్డి జిల్లా టీయుడబ్ల్యూజె నాయకుడు వత్తుల రఘుపతి, మహేశ్వరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వివిధ దినపత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు పత్రికా యాజమాన్యాల నుంచి ఎలాంటి ప్రోత్సాహం, ఆదరణ లేక అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ వృత్తిని కొనసాగిస్తున్నారన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో జర్నలిస్టులు వేముల కృష్ణ, కె.రాజ్‌కుమార్, ఎం.కబీర్, జి.నర్సిహ్మా పాల్గొన్నారు.

## 'బాధిత చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలి'

**మహేశ్వరం:** అత్యాచారానికి గురైన రెండేళ్ళ చిన్నారికి తగిన న్యాయం చేయడంతోపాటు నిందుతుని కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా నాయకురాలు యాదమ్మ అన్నారు. వారం క్రితం అత్యాచారానికి గురైన చిన్నారిని శనివారం సీపీఐ బృందం వారిని పరామర్శించింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రెండేళ్ళ చిన్నారి అని కూడా చూడకుండా అతి క్రూరంగా అత్యాచారానికి ఒడిగట్టిన నిందుతున్ని అతనికి సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి. హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'వర్గీకరణ సాధించే వరకు ఉద్యమం ఆగదు'

**మహేశ్వరం:** ప్రభుత్వాలు పాలకులు మారుతున్నారు తప్ప ఎస్సీ వర్గీకరణ బిల్లును మాత్రం పార్లమెంటులో ఆమోదింప చేయలేకపోతున్నారని, వర్గీకరణ సాధించే వరకు ఎమ్మార్పీఎస్ తలపెట్టిన ఉద్యమాలను ఆపేది లేదని ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ మాదిగ అన్నారు. శనివారం మండల పరిధిలోని తుక్కుగూడలో ఎమ్మెఎస్ఎఫ్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేలా కేంద్రంపై ఒత్తిడిని పెంచాలన్నారు. కేంధ్రంలో అధికారాన్ని చేపట్టిన బీజేపి ఎస్సీ వర్గీకరణపై నోరు మెదపడంలేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మెఎస్ఎఫ్ నాయకులు నవీన్, సరోజిని, శాలిని, పవిత్ర, సంధ్య, అనూష, నాగమణి, శ్రీలత, మౌనిక పాల్గొన్నారు. అనంతరం తుక్కుగూడ జాగృతి కళాశాల ఎమ్మెఎస్ఎప్ కమిటి కన్వీనర్‌గా ప్రేమలత, కోకన్వీనర్‌గా శిరీష, అనూష, జ్యోతిలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**మహేశ్వరం:** గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే తీగలకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని గొల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్య సీఎం రిలీఫ్ పండ్ కోసం దరకాస్తు చేసుకోగా శనివారం ఎమ్మెల్యే రూ.1,50,000 సీఎం రిలీఫ్‌పండ్ చెక్కును జంగయ్యకు అందజేశారు. కార్యక్రమంలో సురేష్ నాయకులు జైపాల్‌రెడ్డి , ఆనంద్ తధితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



దెబ్బడగూడలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**మహేశ్వరం:** పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. యువజన సంఘాల సభ్యులు ఏర్పాటుచేసిన వినాయక మండపాల్లో గణేషుడు కొలువుదీరాడు. తుక్కుగూడలో ప్రతిష్టించిన వినాయక మండపాల్లో ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు టి. వీరేందర్‌గౌడ్ వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు. మండల కేంద్రంతో పాటు తుక్కుగూడ, అమీర్‌పేట, నాగారం, తుమ్మలూరు, మంఖాల్ రావిరాల, సర్దార్‌నగర్, మన్నాన్‌పల్లి, డబిల్‌గూడ, పెండ్యాల గ్రామాల్లో గణనాథుడి నామస్మరణతో మారు మ్రోగాయి.

### కందుకూరులో..

**కందుకూరు:** మండల పరిధిలోని వాడవాడల్లో గణేష్ నవరాత్రోత్సవాల సందడి ప్రారంభమైంది. శుక్రవారం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథుడి విగ్రహాలను ప్రతిష్టించారు. మండల పరిదిలో సుమారు 250విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. దెబ్బడగూడలో ఏర్పాటు చేసిన మండపం వద్ద జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, ఎంపీటీసీ ఏనుగు శ్రావణిలతో పాటు బీజేపీ రాష్ట్ర నాయకుడు ఇ.దేవేందర్‌రెడ్డి, కె.సుధాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు జిట్ట రాజేందర్‌రెడ్డి, కొలన్ విఘ్నేశ్వర్ రెడ్డి, సర్పంచ్ జంగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడూరులో ఎంపీపీ అశోక్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్ కృష్ణానాయక్ పెద్దమ్మతాండాలో, బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి గణేశ్ మండపాల వద్ద పూజలు చేశారు. మండల పరిదిలోని దాసర్లపల్లిలో ఒకే వద్ద మండపాన్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో నాయకులు శివశంకర్ గౌడ్, క్రిష్ణయ్య, దయాకర్, పి.అంజయ్య, రాములు, రాజు, పర్వతాలు పాల్గొన్నారు.



తుక్కుగూడలో..



దాసర్లపల్లిలో..

### శంషాబాద్‌లో..

**శంషాబాద్:** మండల కేంద్రంలో శుక్రవారం వినాయక చవితిని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శంషాబాద్, మధురానగర్, ఆర్బీనగర్, ఆదర్శనగర్, గొల్లపల్లిదర్వాజ, నర్సింగ్‌మందిర్‌బస్తీ, భారత్‌చౌరస్తా, ఎయిర్‌పోర్టు చౌరస్తా, సిద్ధాంతి, సాతంరాయి, కోత్వాల్‌గూడ, గగన్‌పహాడ్ ప్రాంతాల్లో వినాయక మండపాలను ఏర్పాటుచేశారు. మండపాల వద్ద స్థానిక ఆర్జీఐఏ పోలీసులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## జడ్పీ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**శంషాబాద్:** మండల కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత నెల నుంచి పాఠశాలలోని కుళాయి సరిగా రావడంలేదని దీంతో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పాఠశాల సిబ్బంది తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే కుళాయికి మరమ్మతులు గ్రామ పంచాయతీ ఈవోను ఆదేశించనున్నట్టు తెలిపారు. పాఠశాలలోని ఏడు తరగతి గదులు పునఃనిర్మించాలని కోరగా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో నాయకులు చంద్రరెడ్డి, వెంకటేష్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

**మహేశ్వరం:** నియోజకవర్గం కేంద్రంలో మూడు దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు మండల కేంద్రంలో ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ శనివారం తహసీల్దార్ తెన్మోళికి రంగారెడ్డి జిల్లా టీయుడబ్ల్యూజె నాయకుడు వత్తుల రఘుపతి, మహేశ్వరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ దినపత్రికల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు పత్రికా యాజమాన్యాల నుంచి ఎలాంటి ప్రోత్సాహం, ఆదరణ లేక అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ వృత్తిని కొనసాగిస్తున్నారన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో జర్నలిస్టులు వేముల కృష్ణ, కె.రాజ్‌కుమార్, ఎం.కబీర్, జి.నర్సిహ్మా పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర కమిటి సభ్యుడు తలసాని జగదీశ్వర్‌రెడ్డి

**కందుకూరు:** రాష్ట్రం ఏర్పడ్డాక రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర కమిటి సభ్యుడు తలసాని జగదీశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కిసాన్‌మోర్చా పూర్తి స్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసి ఆ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీపీ అశోక్‌గౌడ్ లతో కలిసి ఎంపిక పత్రాన్ని అందజేసిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటై మూడు సంవత్సరాలు పూర్తయినప్పటికి ఉమ్మడి రాష్ట్రంలో రాయితీలపై రైతులకు మంజూరైన సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా తొలగిస్తున్నట్లు ఆరోపించారు. సీఎం కేసీఆర్ రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పడం తప్ప రైతులకు చేసింది ఏమి లేదన్నారు. ఉద్యన వనశాఖ నుంచి రైతులకు మంజూరైయ్యే విత్తనాలు 2017 ఖరీఫ్ సీజన్‌లో ఎందుకు ఇవ్వడం లేదన్నారు. పాలకులు చేస్తున్న నిరంకుశత్వాన్ని ఎండగట్టడానికి ప్రతి రైతు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈనెల 28న మండల పరిధిలోని తుక్కుగూడలో నిర్వహించనున్న రైతు పంచాయితీ కార్యక్రమానికి ప్రతి రైతు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా నాయకుడు క్రిష్ణయ్య, వోబీసీ కమిటి సభ్యులుగా బాల్‌రాజ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎన్ నర్సింహ్మారెడ్డి, వోబీసీ మండల అధ్యక్షుడు ఎస్ వెంకటేష్, మండల మీడియా సెల్ కన్వీనర్ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### మండల కిసాన్ మోర్చా కమిటీ ఎన్నిక

మండల కిసాన్ మోర్చా పూర్తిస్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి ప్రకటించారు. మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు ఎన్ నర్సింహ్మారెడ్డితో కలిసి కమిటిని ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా బి.నర్సింహ్మారెడ్డి పి.శ్రీనివాస్‌రెడ్డి, చంద్రారెడి, క్రిష్ణగౌడ్, క్రిష్ణయ్య, వెంకటేష్, ప్రధానకార్యదర్శిగా భూమిరెడి, జురేందర్‌రెడ్డి, కార్యదర్శులుగా ఎం.వెంకట్‌రెడ్డి, జి.మోహన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సిహెచ్ మనోహర్‌గుప్త, బి.ఈశ్వరయ్య, కార్యవర్గ సభ్యులుగా జంగయ్య, ఇంద్రసేనారెడ్డిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.



కమిటీ సభ్యులకు ఎంపిక పత్రాన్ని అందజేస్తున్న జగదీశ్వర్‌రెడ్డి

## 'బాధిత చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలి'

**మహేశ్వరం:** అత్యాచారానికి గురైన రెండేళ్ళ చిన్నారికి తగిన న్యాయం చేయడంతోపాటు నిందుతుని కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా నాయకురాలు యాదమ్మ అన్నారు. వారం క్రితం అత్యాచారానికి గురైన చిన్నారిని శనివారం సీపీఐ బృందం వారిని పరామర్శించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండేళ్ళ చిన్నారి అని కూడా చూడకుండా అతి క్రూరంగా అత్యాచారానికి ఒడిగట్టిన నిందుతున్ని అతనికి సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి. హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'వర్గీకరణ సాధించే వరకు ఉద్యమం ఆగదు'

**మహేశ్వరం:** ప్రభుత్వాలు పాలకులు మారుతున్నారు తప్ప ఎస్సీ వర్గీకరణ బిల్లును మాత్రం పార్లమెంటులో ఆమోదింప చేయలేకపోతున్నారని, వర్గీకరణ సాధించే వరకు ఎమ్మార్పీఎస్ తలపెట్టిన ఉద్యమాలను ఆపేది లేదని ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ మాదిగ అన్నారు. శనివారం మండల పరిధిలోని తుక్కుగూడలో ఎమ్మెఎస్ఎఫ్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేలా కేంద్రంపై ఒత్తిడిని పెంచాలన్నారు. కేంద్రంలో అధికారాన్ని చేపట్టిన బీజేపి ఎస్సీ వర్గీకరణపై నోరు మెదపడంలేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మెఎస్ఎఫ్ నాయకులు నవీన్, సరోజిని, శాలిని, పవిత్ర, సంధ్య, అనూష, నాగమణి, శ్రీలత, మౌనిక పాల్గొన్నారు. అనంతరం తుక్కుగూడ జాగృతి కళాశాల ఎమ్మెఎస్ఎప్ కమిటి కన్వీనర్‌గా ప్రేమలత, కోకన్వీనర్‌గా శిరీష, అనూష, జ్యోతిలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

# 'పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకాలు తప్పనిసరి వేయించాలి'

**మహేశ్వరం:** చిన్నారులను రోగాల బారి నుంచి కాపాడడానికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని దేవేంద్ర విద్యాలయ ప్రిన్సిపాల్ మాదవిశాస్త్రీ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి ప్రారంబించిన మీజిల్స్, రుబెల్లా టీకాలు కార్యక్రమాన్ని దుబ్బచర్ల పిహెచ్‌సీ డాక్టర్ పరీక్షిత్ నరేందర్ విద్యార్థులందరికి వేయడం సంతోషంగా ఉందన్నారు. శనివారం దేవేంద్ర విద్యాలయంలో విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 నెలల శిశువు నుంచి 15 సంవత్సరాల వయస్సున్న ప్రతి ఒక్కరికి మీజిల్స్, రుబెల్లా టీకాలును తప్పక వేయించాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రయివేటు పాఠశాలల్లో అంగన్‌వాడీ సెంటర్లలో కూడా కేంద్రాలను ఏర్పాటుచేసి టీకాలను వేయడం ఎంతో అభినందనీయమన్నారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధులు వైరెస్ వల్ల ఒకరి నుంచి మరొకరికి సోకే అవకాశాలున్నాయని టీకాను తప్పకుండా వేయించాలని వారు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ పరీక్షిత్‌పరేందర్, వైద్యసిబ్బంది. దేవేంద్ర విద్యాలయ కార్యనిర్వాహక అధికారి ఎక్బాల్ పాల్గొన్నారు.

### 'మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి'

**షాద్‌నగర్‌టౌన్:** కమ్యూనిటీ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని నూతనంగా నియమితులైన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ వెల్లడించారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతినిత్యం ఆసుపత్రికి వందలాది మంది రోగులు వస్తుంటారని, తగిన విధంగా డాక్టర్లు, సిబ్బంది లేని కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రద్దీ ఉంటున్న కారణంగా మరికొందరు డాక్టర్లు ఇక్కడ అవసరమన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూస్తామని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రభుత్వం ద్వారా పేదలకు అందే సౌకర్యాలను విధిగా అందిస్తామన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయకచవితి

- వాడవాడలా గణనాథుల ప్రతిష్ఠ
- మండపాల్లో నిర్వాహకుల ప్రత్యేక పూజలు

**షాద్‌నగర్‌టౌన్:** నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయకచవితి ఉత్సవాలను ప్రజలు, మండపాల నిర్వాహకులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. షాద్‌నగర్-ఫరూఖ్‌నగర్ జంట పట్టణాల్లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అన్ని గృహాల్లో ప్రజలు ఉదయాన్నే ఇంటిని మామిడి ఆకులు, పుష్పాలతో అలంకరించి గణపతులను ప్రతిష్ఠించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా ప్రతి ఇంట్లో ఉండ్రాళ్లు, పాయసాన్ని తయారు చేసి బొజ్జ గణపయ్యకు నైవేద్యం సమర్పించారు. మండపాల్లో సైతం సాయంత్రం 7.00 గంటల నుంచి రాత్రి 10.00 గంటల వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో గణేష్ మండళ్ల నిర్వాహకులు మండపాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది విద్యుద్దీపాలతో అలంకరించి అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పద్మావతి కాలనీలోని శివభారత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో విశ్వహిందూపరిషత్ రాష్ట్ర కోశాధికారి బండారి రమేష్ ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక తిరుమల కాలనీలో తిరుమల యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపంలో ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్‌రోడ్‌లో మట్టి వినాయక విగ్రహాలను షాద్‌నగర్ ఏసీపీ శ్రీనివాస్ పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు కాలుష్య నివారణకు విధిగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే గృహాల్లో ప్రతిష్ఠించాలని పలు సంఘాలు విస్తృతంగా ప్రచారం చేయడంతో అత్యధిక శాతం ఇళ్లల్లో మట్టి గణనాథులకే ప్రజలు పూజలు చేయడం విశేషం. ఆయా కార్యక్రమాల్లో శివభారత్ యూత్ సభ్యులు వెంకటేష్, ఎల్. రమేష్‌కుమార్, పల్లె శ్రీనివాస్‌రెడ్డి, బి. వెంకటేశ్వర్ రెడ్డి, గోళెపు శేఖర్, నరేందర్, చిన్నా, రాజు, సిద్ధు, తిరుమల యూత్ సభ్యులు కొండోజు నవీన్‌చారి, సాయిబాబా, సందీప్, సుధాకర్, రాఘవేందర్, వెంకటేష్, ఆదిత్యరెడ్డి, శరత్‌కృష్ణ, శ్రీనివాస్, విజయ్, ఫొటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు గిరి, రాఘవేందర్‌గౌడ్, రవికుమార్, శ్రీనివాస్‌గౌడ్, భరత్‌కుమార్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూర్‌లో:** వినాయకచవితి పండుగను మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని పలు దేవాలయాలతో పాటు యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీగా వినాయకులను నెలకొల్పారు. వర్షం కారణంగా నిర్వాహకులు కొంత ఇబ్బంది పడ్డారు.

**కేశంపేటలో:** మండలంలో వినాయకచవితి పర్వదినాన్ని శుక్రవారం ఘనంగా జరిపారు. మండల కేంద్రంలో అభినవ భారత్, కాకునూరులోని వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించారు.

**కొందుర్గులో:** మండలంలో శుక్రవారం వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్ని గ్రామాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసి సాయంత్రం వేళ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో చిన్నారి విద్యార్థులు ఏర్పాటు చేసిన మట్టి గణపయ్య పలువురిని ఆకర్షించింది. ఆయా కార్యక్రమాల్లో యువకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**నందిగామలో:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయకచవితిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో యువజన సంఘాలు పోటాపోటీగా వినాయక మండపాలను ఏర్పాటు చేశాయి. మండల కేంద్రంలోని పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో షాద్‌నగర్ రూరల్ సీఐ మధుసూదన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జిల్లెల్ల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కొమ్ముకృష్ణ, ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి.నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. చేగూరులో ఎంపీపీ శివశంకర్‌గౌడ్, సర్పంచ్ పాండయ్య, పీఏసీఎస్ చైర్మన్ విఠల్, నర్సప్పగూడలో సర్పంచ్‌కావలి కృష్ణ, మేకగూడలో సర్పంచ్ మంజులరెడ్డి, ఎంపీటీసీ పద్మారెడ్డి, వీర్లపల్లిలో సర్పంచ్ సుధాసుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ శేఖర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



షాద్‌నగర్‌లో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఏసీపీ శ్రీనివాస్



కొందుర్గు బాలికల పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన మట్టి గణపతులు



ఇన్ముల్‌నర్వ గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు



కేశంపేట మండలం కాకునూరులో మట్టి వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు

### భక్తిభావం అలవర్చుకోవాలి: ఎమ్మెల్యే

**కేశంపేట:** ప్రజలు దైవచింతనను అలవర్చుకొని భక్తిభావం పెంపొందించుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### నేడు ఆర్యవైశ్య వధూవరుల వివాహ పరిచయ వేదిక

**షాద్‌నగర్‌టౌన్:** ఆర్యవైశ్య వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం చైర్మన్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రశాఖ ఈసీ మెంబర్ బెజుగం రమేష్, షాద్‌నగర్ శాఖ గౌరవ అధ్యక్షుడు యంసాని శ్రీనివాస్, అధ్యక్షుడు పెద్ది రామ్మోహన్ ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు

### 'టీఆర్‌ఎస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం'

**కొందుర్గు:** టీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్ పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.

### 'ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందాం'

**షాద్‌నగర్‌రూరల్:** అందరి సహకారంతో శ్రీ సంత్ సేవాలాల్ దేవాలయాన్ని అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ కాకర్‌జాల యాదయ్య తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామ శివారులోని గిరయ్యగుట్ట తండాలో సేవాలాల్ దేవాలయ కమిటీని ఎన్నుకున్నారు.

### విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

**షాద్‌నగర్‌రూరల్:** ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద ఉన్నత పాఠశాలలో శనివారం ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సహకారంతో 180 మంది విద్యార్థులకు ప్యాడ్‌లు పంపిణీ చేశారు.

### చెక్కుల పంపిణీ

**కేశంపేట:** మండల పరిధిలోని బైర్ఖాన్‌పల్లి గ్రామంలో మురుగు దొడ్లు నిర్మించిన లబ్ధిదారులకు శనివారం ఎంపీపీ వర్కాల లక్ష్మమ్మ చెక్కులను అందజేశారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి చెక్కులు అందజేసినట్లు ఆమె వివరించారు.

### 'టీచర్ల ధర్నాను విజయవంతం చేయండి'

**కొందుర్గు:** కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 28న జిల్లా కేంద్రాలలోని కలెక్టరేట్ల వద్ద చేసే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ కొందుర్గు మండల శాఖ అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్, కార్యదర్శి శేఖర్‌గౌడ్, బాలయ్య, జగదీష్ ఒక ప్రకటనలో కోరారు.

### మదర్ థెరిస్సాకు ఘన నివాళి

**షాద్‌నగర్‌టౌన్:** మదర్ థెరిస్సా 107వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని సిండికేట్ కాలనీలో మదర్ థెరిస్సా మెమోరియల్ సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు, వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అంతకు ముందు మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

### భక్తిశ్రద్ధలతో పల్లకిసేవ

**షాద్‌నగర్‌అర్బన్:** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో స్వామి వారి పల్లకిసేవను నిర్వహించారు. పల్లకిసేవలో భాగంగా ఆలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు.

### 'ఒప్పంద ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలి'

**కేశంపేట:** సర్వశిక్షఅభియాన్‌లో ఒప్పంద ఉద్యోగులుగా పనిచేస్తున్న వారి సమస్యను పరిష్కరించేందుకు టీఎస్‌పీఆర్‌టీయూ సహకరించాలని కేశంపేట మండల సర్వశిక్షఅభియాన్ సంఘం సభ్యులు శనివారం పీఆర్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి గోవర్ధన్ యాదవ్‌కు వినతి పత్రం అందించారు.

### 'నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి'

**షాద్‌నగర్‌రూరల్:** తుక్కుగూడలో రెండేళ్ల బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన దుండగుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం షాద్‌నగర్ పట్టణంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

### నేటి నుంచి యోగా శిబిరం

**షాద్‌నగర్‌రూరల్:** పతంజలి యోగాసమితి ఆధ్వర్యంలో ఆదివారం నుంచి సెప్టెంబర్ 4 వరకు ఉచిత యోగా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు యోగా సమితి అధ్యక్షుడు రాంచంద్రయ్య తెలిపారు. సాయిబాబ దేవాలయం పక్కన ఉన్న బాల్‌రాజ్ ఇంటిపైన ఉదయం 5 గంటల నుంచి 6:30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**షాద్‌నగర్‌అర్బన్:** నాయీబ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రభుత్వం నుంచి 4లక్షల 95వేలు మంజూరు చేయించినందుకు ఆ సంఘం నాయకులు శనివారం ఆయనను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. నాయీబ్రాహ్మణులకు సీఎం కేసీఆర్ పలురకాల పథకాలను అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సన్మానించిన వారిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, సభ్యులు యాదయ్య, రాంచంద్రయ్య, యాదగిరి, నర్సింహులు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

## లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్ట్‌ను నిర్మించకుండానే డిండికి నీటి మళ్లింపా?

- మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**షాద్‌నగర్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నట్టు చెబుతున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొందుర్గు మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్ట్ నిర్మాణ పనులు ప్రారంభించకుండానే నల్గొండ జిల్లాలోని డిండికి నీటిని మళ్లించే ప్రయత్నం చేయడమేమిటని కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సముద్రమట్టానికి 624 అడుగుల ఎత్తులో ఉన్న షాద్‌నగర్ ప్రాంతం ప్రతి ఏటా వర్షాభావ పరిస్థితికి గురవుతున్నదని గుర్తు చేశారు. భూగర్భజలం అడుగంటి వెయ్యి ఫీట్ల లోతు బోర్లు వేసినా నీరు రాక సాగునీటికే కాకుండా తాగునీటికి సైతం తీవ్ర ఇబ్బందికి ప్రజలు గురవుతున్నారని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏకైక అవకాశంగా ఉన్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించాల్సిన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సాగునీరు అందక తీవ్రంగా నష్టపోతున్న రైతులు, లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టకపోయినా.... డిండి ప్రాజెక్ట్‌కు నీటి మళ్లింపు జరిగినా... షాద్‌నగర్ ప్రాంతం ఎడారిగా మారుతుందని పేర్కొన్నారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్ట్‌ను నిర్మాణ పనులు చేపట్టి, డిండికి నీటి మళ్లింపు ఆలోచనను విరమించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం 11.00 గంటలకు షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పార్టీలకు అతీతంగా నిర్వహించే ధర్నా కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు.


ఘనాపూర్ గణనాథుని పూజలో పాల్గొన్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్


మహేశ్వరం మండలం గుర్రంగూడలో గణనాథుడు


ఆమనగల్లు మార్కండేయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..


తుక్కుగూడ వినాయక మండపంలో గణనాథుడిని దర్శించుకున్న వీరేందర్‌గౌడ్


శామీర్‌పేట్ ఆద్రాస్‌పల్లిలో పూజలో పాల్గొన్న సర్పంచ్ పత్తి యాదగిరి, యువకులు


చేవెళ్ల మండల కేంద్రంలోని రజక నగర్‌లో ప్రతిష్ఠించిన గణనాథుడు


తాండూరు భద్రేశ్వరచౌక్‌లో పూజలో పాల్గొన్న మంత్రి మహేందర్‌రెడ్డి

# జైజై గణేశా..


ఇబ్రహీంపట్నంలో...


జినుగుర్తిలోని ఏకశిల వినాయకుని ప్రత్యేక పూజలో ఎంపీ కవిత, మంత్రి, కలెక్టర్ దివ్య

- ఘనంగా నవరాత్రోత్సవాలు ప్రారంభం
- వాడవాడల కొలువుదీరిన గణనాథులు
- విభిన్న ఆకృతుల్లో ప్రతిమలు

నవరాత్రోత్సవాలకు వాడవాడలా గణనాథులు కొలువుదీరారు. మండపాలను ఉత్సవ కమిటీలు అందంగా ముస్తాబు చేశారు. తొలిరోజు శుక్రవారం మహాగణపతి ఘనంగా పూజలందుకున్నాడు. విభిన్న రూపాల్లో విగ్రహాలను ఏర్పాటు చేశారు. భక్తితో ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు.


ఏకశిల వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ


చేవెళ్ల అంబేద్కర్ కాలనీలో...


మేడ్చల్‌లో పూజలో పాల్గొన్న సీఐ, సర్పంచ్


వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో కలెక్టర్, ఎస్పీ అన్నపూర్ణ


తాండూరు పట్టణం వినాయక్‌చౌక్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం


ఘట్‌కేసర్‌లో వినాయక పూజలో పాల్గొన్న ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


పుట్టపహాడ్‌లో ప్రతిష్ఠించిన మట్టి గణనాథుడు


నక్కగుట్టతండాలో గణనాథుడికి పూజలు చేస్తున్న ఎంపీపీ దంపతులు


కొడంగల్ చౌరస్తాలో ప్రతిష్ఠించిన గణనాథుడు


నందిగామలో గణనాథుడికి ప్రత్యేక పూజలు


దోమ మండల పరిధిలోని పాలెపల్లిలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం


మైసిగండిలో...


ఆమనగల్లులో...

# ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


## కరెంట్ అఫైర్స్

రామచంద్రారెడ్డి ఉప్పుల



### జాతీయం

#### కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

#### ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయిరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

### అంతర్జాతీయం

#### 'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహిం చిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

#### చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంత మైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్ల గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

### రాష్ట్రీయం

#### ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తు తం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమి నేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

#### దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

### పురస్కారం

#### జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

**రాజీవ్ ఖేల్‌రత్న..**



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝురుఝూరియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

**ద్రోణాచార్య...**

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జీఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

**అర్జున..**

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

**ధ్యాన్‌చంద్..**

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

#### కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

#### ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్ర వేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవా ర్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడ యాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

#### కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రము ఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

## స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

**ఫైబర్ సిమెంట్ బోర్డులు:** పోర్ట్‌లాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని

# ఫైబర్ సిమెంట్ బోర్డులు



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

**లక్షణాలు:** ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● దృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

**వినియోగం:** ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో పై ఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రీ ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

**యంత్ర పరికరాలు:** ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్ట్‌లాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసుక ● సిలికా పొడి ● రసాయనాలు

**తయారీ:** నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

**మార్కెటింగ్:** ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హోటల్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లను టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

**పరిశ్రమ వివరాలు:**

**ఉత్పత్తి సామర్థ్యం:** రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


**పరిశ్రమ వ్యయం:** రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

# What is the total number of...

## QUANTITATIVE APTITUDE

**Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.**

**Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees**




| Departments | Male | Female |
|---|---|---|
| Content | 7 | 18 |
| Typing | 2 | 3 |
| Account | 7 | 8 |
| Production | 2 | 3 |
| Selling | 19 | 6 |
| HR | 4 | 8 |

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
